


PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 282 గుంటూరు శుక్రవారం 26- 06 - 2026 పేజిలు : 4 వెల. 2/-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349, 9966880770


**రైతు కన్నీరు పెడితే రాజ్యం చల్లగా ఉండదంటారు.. కానీ నేడు పాలకుల నిర్లక్ష్యం, కొందరు అధికారుల అండదండలు, వ్యాపారుల అత్యాశ కలిసి అన్నదాత నోట్లో మట్టి కొడుతున్నాయి.. పంటకు జీవం పోయాల్సిన యూరియా బస్తా.. సక్రమంగా చేరాల్సిన చేనును వదిలేసి, అక్రమంగా ఫ్యాక్టరీల బాట పడుతోంది.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైతే రైతుకు యూరియా అత్యవసరంగా మారుతుంది.. కానీ అదే అవసరాన్ని కొందరు వ్యాపారులు, దళారులు అవకాశంగా మలుచు కుంటున్నారు.. ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు అందాల్సిన యూరియా పక్కదారి పడుతూ నల్లబజారులో విక్రయమవుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఫలితంగా రైతులు ఎరువుల దుకాణాల చుట్టూ తిరుగుతుండగా, అక్రమ వ్యాపారులు మాత్రం లక్షలు గడిస్తున్నారు.. యూరియా కొరత పేరుతో కొందరు వ్యాపారులు అనేక జిల్లాల్లో రైతులకు స్టాక్ లేదని చెప్పి, వెనుక ద్వారాల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి..**

# యూరియా కోసం రైతు యుద్ధం



క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్

### రైతు కష్టాన్ని క్యాష్ చేసుకుంటున్న వ్యాపారులు

ఒకవైపు విత్తనాల ఖర్చు, మరోవైపు కూలీల భారం, ప్రకృతి వైపరీత్యాల భయం.. వీటన్నింటి మధ్య రైతు పంటను కాపాడుకోవడానికి యూరియాపై ఆధారపడుతున్నాడు. ఈ అవసరాన్నే కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పంటకు ఎరువు వేయాల్సిన సమయం దాటిపోతే దిగుబడిపై ప్రభావం పడుతుంది. ఈ బలహీనతనే ఆసరాగా చేసుకుని కొందరు అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

### పొలాలకు కరువు.. ఫ్యాక్టరీలకు వరం..!

ప్రభుత్వం రైతుల కోసం భారీ సబ్సిడీతో యూరియాను అందిస్తోంది. కానీ ఈ సబ్సిడీ యూరియా కొంతమంది దళారుల చేతుల్లో పడుతూ పరిశ్రమలకు చేరుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ప్లైవుడ్, రసాయనాలు, కెమికల్, డెయిరీ తదితర పరిశ్రమల్లో యూరియాకు డిమాండ్ ఉండటంతో అక్రమ రవాణా పెరుగుతోందని రైతు సంఘాలు చెబుతున్నాయి.

### చాలా జిల్లాల్లో మొదలైన కొరత.. రైతుల్లో ఆందోళన

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకముందే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో యూరియా కొరత సంకేతాలు కనిపిస్తున్నాయి. వర్షాలు కురిసి రైతులు సాగుకు సిద్ధమవుతున్న వేళ ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తగినంత నిల్వలు ఉన్నాయని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అందుబాటులో లేకపోవడం రైతులను కలవరపెడుతోంది. వానలు అనుకూలించడంతో రైతులు పంటల సాగును వేగవంతం చేస్తున్నారు. అయితే అవసరమైన సమయంలో యూరియా దొరకకపోవడంతో రైతులు ఒక దుకాణం నుంచి మరో దుకాణానికి తిరుగుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పరిమితంగా మాత్రమే యూరియా విక్రయిస్తుండటంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొరత పెరిగిన ప్రతిసారి కొందరు వ్యాపారులు దానిని అవకాశంగా మార్చుకుంటున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఘటనలు అప్పుడప్పుడు వెలుగులోకి వస్తున్నాయి.

### దాడులు ఎక్కడ?.. తనిఖీలు ఏమయ్యాయి?

వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ బృందాలు, రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నా, చాలా ప్రాంతాల్లో అవి కనిపించడం లేదు. ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు లేకపోవడం, నిల్వలపై పర్యవేక్షణ తగ్గిపోవడంతో అక్రమార్కులకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రతి ఖరీఫ్ సీజన్‌లో ఇదే పరిస్థితి నెలకొంటున్నా, శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. అధికారులు, పాలకులు అప్రమత్తం కాకపోతే రాబోయే రోజుల్లో సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

---

### భారత్‌లో 2030 నాటికి 48 బిలియన్ డాలర్ల

# పెట్టుబడులు:



**జూన్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత్‌లో 2030 నాటికల్లా మరో 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నామని అమెజాన్ సీఈఓ ఆండీ జెస్సీ తాజాగా ప్రకటించారు. ప్రధాని మోదీతో సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. 2026–30 మధ్య కాలంలో భారత్‌లో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడికి ప్లాన్ చేశామని అమెరిజాన్ గతేడాదే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీతో సమావేశం వివరాలను ఆండీ జెస్సీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధానితో సమావేశంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్‌లో అమెజాన్ ప్రణాళికను ప్రధానితో పంచుకున్నానని చెప్పారు. దశాబ్దకాలంగా భారత్‌లోని వివిధ రంగాల వ్యాపారస్తులకు తాము సేవలందిస్తున్నామని అన్నారు. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని అన్నారు. 2030 కల్లా మొత్తం 48 బిలియన్ డాలర్లను భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పారు. ఇందులో ఏఐ, క్లౌడ్ మౌలిక వసతుల రూపకల్పనకు 21 బిలియన్ డాలర్లకు పైగా కేటాయిస్తామని అన్నారు. 2030 కల్లా 3.8 మిలియన్ ఉద్యోగాల సృష్టి, 80 బిలియన్ డాలర్ల ఈకామర్స్ ఎగుమతులు, చిన్న వ్యాపారాలకు, ప్రభుత్వ స్కూళ్లకు ఏఐ ప్రయోజనాలు అందించేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ప్రధానితో సమావేశం సందర్భంగా అమెజాన్ గ్లోబల్ వ్యాపార కార్యకలాపాల్లో భారత్‌కు పెరుగుతున్న ప్రాముఖ్యత గురించి వివరించారు. భారత్‌లో డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటుకు, అభివృద్ధికి అమెజాన్ కట్టుబడి ఉందని కూడా అన్నారు.

# ముందే హెచ్చరించిన గూగుల్



**జూన్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రకృతి విపత్తులు ఎప్పుడు, ఏ రూపంలో వస్తాయో ఎవ్వరం ఊహించలేము. ముఖ్యంగా భూకంపాలు, సునామీ లాంటి ప్రకృతి విపత్తులు క్షణాల వ్యవధిలోనే పెను విధ్వంసాన్ని సృష్టిస్తాయి. అయితే, సాంకేతికత సరిగ్గా పనిచేస్తే.. కొన్ని క్షణాల ముందస్తు సమాచారమే వేలాది మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఆ మాటలను వెనెజువెలాలో జరిగిన భూకంప సంఘటన నిరూపించింది. ఈ పెను భూకంపం సంభవించడానికి కొన్ని సెకన్ల ముందే గూగుల్ పలు ఆండ్రాయిడ్ మొబైల్స్ అలర్ట్ పంపినట్లు తాజాగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన స్ర్కీన్ షాట్లను నెటిజన్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. 'భూకంపం వస్తోంది.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి' అంటూ గూగుల్ పంపిన అలర్ట్ మెసేజ్ చూసి ప్రజలు వెంటనే అప్రమత్తమయ్యారు. తీవ్రమైన ప్రకంపనలు మొదలయ్యేలోపే సురక్షిత ప్రాంతాలకు చేరుకోగలిగారు.


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# నందమూరి బాలకృష్ణ సినిమా ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తెనాలి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గురువారం రాజధాని అమరావతిలో నందమూరి బాలకృష్ణ సినిమా ప్రారంభోత్సవం జరిగింది. వెంకటపాలెం బిట్స్ పిలానీ గ్రౌండ్ లో జరిగిన నటసింహం నందమూరి బాలకృష్ణ 112 సినిమా ప్రారంభోత్సవ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పూజలో పాల్గొని, క్లాప్ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న లావణ్య



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గురువారం క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో వెంకటేశ్వరస్వామి వారి 12 వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఏసీపీ ఆకస్మిక తనిఖీ



**క్రైమ్ కౌంటర్ బాపట్ల ప్రతినిధి** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం చింతాయపాలెం ఉన్నత పాఠశాలను సమగ్ర శిక్ష ఏసీపీ డాక్టర్ ఆవుల శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, స్వయంగా భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, రోజువారీ మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచి, వారానికి ఎన్ని రోజులు గుడ్లు అందిస్తున్నారనే వివరాలను విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు. అలాగే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందరికీ అందాయా లేదా అనే విషయాలను తరగతి వారీగా విచారించారు. ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర వికాసం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించిన డాక్టర్ శ్రీనివాసరావు, విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తగ్గడానికి గల కారణాలను ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమం విషయంలో మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ఎం. జ్యోత్స్న పాల్గొన్నారు

# యువతకు సినీ, ఏఐ రంగాల్లో కొత్త అవకాశాలు..

## మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రకటన

**క్రైమ్ కౌంటర్ గుంటూరు జిల్లా బ్యూరో** నవ్యాంధ్రలో సరికొత్త 'క్రియేటివ్ ఎకానమీ విప్లవం'కు శ్రీకారం చుట్టనున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిని జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని స్థానిక యువత ప్రతిభను ప్రోత్సాహించడంతో పాటు.. యువతకు ఆధునిక సినీ సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జూలై నెలలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. సినీ పరిశ్రమకు సంబంధించిన 24 క్రాఫ్ట్స్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఏఐ ఆధారిత ఫిల్మ్ మేకింగ్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 24 క్రాఫ్ట్స్ శిక్షణకు సంబంధించి జాడెక్స్ సంస్థ రూపొందించిన యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు.



యువతకు ప్రపంచ స్థాయి ఫిల్మ్ మేకింగ్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. సినీ, మీడియా రంగాల్లో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# కర్లపాలెం మండలంలో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం



**క్రైమ్ కౌంటర్ బాపట్ల ప్రతినిధి** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,వి.బి-జి రామ్‌జీ పథకం ఆధ్వర్యంలో కర్లపాలెం మండలంలోని నర్రావారిపాలెం, గొల్లపాలెం గ్రామాల్లో రైతులకు పండ్ల తోటల పెంపకానికి సంబంధించిన మొక్కలను అందజేశారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కర్లపాలెం మండలంలో 25 ఎకరాలలో పండ్ల సాగును మొదటి విడుదల భాగంగా రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల అభివృద్ధికి అవసరమైన మామిడి, జీడిమామిడి, బత్తాయి, జామ, నిమ్మ, కొబ్బరి, దానిమ్మ, సీతాఫలం, నేరేడు, చింత, ఆయిల్ పామ్, డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పండ్ల తోటల సాగుపై దృష్టి సారించడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని పండ్ల తోటల విస్తరణకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో హరితాభివృద్ధికి కూడా తోడ్పాటు అందుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతులు ఉచితంగా అందించిన మొక్కలను సంరక్షించి విజయవంతమైన పండ్ల తోటలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఏపీవో శ్యామ్, ఏవో సుమంత్ కుమార్ వారు మాట్లాడుతూ

సన్న, చిన్నకార రైతులు ఈ పథకం కింద పండ్ల తోటలు ఏర్పాటు చేసుకోవాలనుకుంటే తమ భూ యాజమాన్యానికి సంబంధించిన 1-బి, అడంగల్ పత్రాలతో కర్లపాలెం మండల ఎంపీడీఓ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు తెలిపారు. అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.

# డ్రగ్స్ యువత భవిష్యత్తును చీకటిలోకి నెడతాయి

## సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన సదస్సు

**చీరాల 25 జూన్ (క్రైమ్ కౌంటర్):** మాదకద్రవ్యాల వ్యసనం నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు పెను సవాలుగా మారిందని, డ్రగ్స్ అనే మాయాజాలంలో చిక్కుకున్న వ్యక్తి తన ఆరోగ్యం, విద్య, కుటుంబం, భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని డాక్టర్ జి.రాజ్ కుమార్ ఎం.డి. (పీడియాట్రిక్స్) నవజాత శిశు వైద్య నిపుణులు లతా హాస్పిటల్ అధినేత అన్నారు. జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు "మాదకద్రవ్యాలకు నో -- జీవితానికి ఎస్" అనే అంశంపై గురువారం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్, ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రాజకుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు కేవలం ఒక వ్యక్తినే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని, దేశ భవిష్యత్తును కూడా ప్రభావితం చేసే సామాజిక శాపమని అన్నారు. యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం ఆందోళన కలిగించే అంశమని, దీనిని అరికట్టేందుకు అవగాహన, కుటుంబ పర్యవేక్షణ, విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని వివరించారు.

విద్యార్థి దశ జీవిత నిర్మాణానికి పునాది వంటిదని, ఈ దశలో మంచి స్నేహాలు, మంచి అలవాట్లు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అలవరచుకుంటేనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. కొంతమంది చెడు ప్రభావాలకు లోనై మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులవుతున్నారని, అలాంటి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని 'నో' చెప్పే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

మాదకద్రవ్యాల వల్ల మెదడు పనితీరు దెబ్బతినడం, మానసిక ఒత్తిడి పెరగడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, శారీరక ఆరోగ్యం క్షీణించడం వంటి అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయని తెలిపారు. క్షణిక ఆనందం కోసం తీసుకునే నిర్ణయాలు జీవితాంతం బాధలకు కారణమవుతాయని హెచ్చరించారు.

కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ మాట్లాడుతూ, దేశాభివృద్ధికి యువతే మూలస్తంభమని, వారిని మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు




విద్యాసంస్థలు నిరంతరం చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను కూడా పెంపొందించుకోవాలని, సమాజంలో జరుగుతున్న దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. "మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం. ఇతరులను కూడా చైతన్యపరుస్తాం. ఆరోగ్యవంతమైన, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి కృషి చేస్తాం" అని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది
డాక్టర్ గారపాటి మంజుల,సుమ,చినపాప, పార్వతి,షీలా, గాస్పర్,
సుబ్బారావు,దుర్గ
యేసు రెడ్డి,
అధ్యాపకేతర సిబ్బంది నీలిమ,వినీల,జ్యోతి,ఆక్తర్ ఉన్నిసా జార్జి విన్సెంట్,
విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన లావణ్య

**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గురువారం అమరావతి మండలం ఉంగుటూరు గ్రామ నాయకులు పల్లం సాంబయ్య కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య . ఈ కార్యక్రమంలో బంధువులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాధా రంగా మిత్రమండలి బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా ఆలా వెంకటేశ్వరరావు (శ్రీధర్)



**చీరాల, జూన్ 25 (క్రైమ్ కౌంటర్):** ఆంధ్ర--తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా ఆలా వెంకటేశ్వరరావు (శ్రీధర్) నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ట్రస్ట్ చైర్మన్ కల్లేపల్లి బుజ్జికి కృతజ్ఞతలు తెలిపారు.

వంగవీటి మోహన రంగా ఆశయాలను పాటిస్తూ ఆయన ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తానని శ్రీధర్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో వంగవీటి మోహన రంగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు కోసం జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో కృషి చేస్తానన్నారు. కాపు జాతి ఐక్యత కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు ప్రజలు, యువత, సామాజిక వర్గాల ప్రతినిధులు సహకరించాలని కోరారు.

అదే సందర్భంగా ట్రస్ట్ జిల్లా, నియోజకవర్గ స్థాయి పదవులను ప్రకటించింది. బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలిగా వంగవల్లి భాగ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలిగా కాకి శిరీష, జిల్లా సోషల్ విభాగ మహిళా అధ్యక్షురాలిగా బళ్ళ చండీప్రియ, జిల్లా కార్యదర్శిగా ఎర్రగొపుల నాగలక్ష్మి నియమితులయ్యారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షుడిగా తోటకూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెరుకూరి గణేష్, చీరాల నియోజకవర్గ అధ్యక్షుడిగా తోటరాజ, ఉపాధ్యక్షుడిగా గంటా సూర్యతేజ, మహిళా అధ్యక్షురాలిగా మిరియాల వీరమ్మ, ఉపాధ్యక్షురాలిగా లక్కాకుల వరలక్ష్మి నియమితులైనట్లు తెలిపారు.

బాపట్ల జిల్లా, చీరాల నియోజకవర్గ స్థాయిలో మరిన్ని సభ్యుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో పూర్తి జాబితాను ప్రకటిస్తామని నాయకులు వెల్లడించారు. ఈ నియామక ప్రక్రియకు సహకరించిన నాయకులు, కాపు సామాజిక వర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యాప్రదాత స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**చీరాల, జూన్ 25 (క్రైమ్ కౌంటర్): నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి తోడ్పాటునందించే** లక్ష్యంతో శ్రీ తులసి ఎడ్యుకేషనల్ గైడెన్స్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "విద్యాప్రదాత" స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కర్పూరపు మురళీకృష్ణ తెలిపారు.

ప్రముఖ ఎడ్యుకేషనల్ గైడెన్స్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ "శ్రీ తులసి" మరియు "కేతన కెరియర్ సొల్యూషన్స్" సంయుక్త ఆధ్వర్యంలో ఈ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు పాలిటెక్నిక్, బీటెక్, ఎల్ఎల్‌బీ, డిఫెన్స్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్ వంటి ఉన్నత విద్యా కోర్సుల్లో చేరి చదువుకోవాలనే లక్ష్యంతో ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఈ నెల 24వ తేదీ నుంచి జూలై 4వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ వివరాలను 79930 85349 నంబర్‌కు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా పంపించి పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా ఎప్పటిలాగే తగిన సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని డాక్టర్ కర్పూరపు మురళీకృష్ణ తెలిపారు. విద్యా రంగంలో ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ



స్కాలర్‌షిప్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# ఎస్ ఐ ఆర్ సర్వేను పరిశీలన చేసిన కోటేశ్వరరావు



**క్రైమ్ కౌంటర్ బాపట్ల ప్రతినిధి** బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నంబర్–122లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (గా×=) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను పరిశీలించి సంబంధిత నాయకులకు సూచనలు చేశారు. ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు కావడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు షేక్ బాజీ, జడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు నక్కల వెంకటస్వామి, మాడా శ్రీను, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన షేక్ జిలాని



**చీరాల, జూన్ 25( క్రైమ్ కౌంటర్):** మొహర్రం పండుగ సందర్భంగా పేరాల పీర్ల చౌడి వద్ద దళిత బహుజన పార్టీ అధ్యక్షుడు షేక్ జిలాని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ అల్లాహ్ ఆశీస్సులు లభించాలని, దేశ ప్రజలందరి కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మత సామరస్యం, సోదరభావం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొహర్రం పండుగ త్యాగం, ధర్మం, శాంతి సందేశాలను చాటిచెప్పే గొప్ప సందర్భంగా ఆయన అభివర్ణించారు. ఈ పండుగను ప్రజలు పరస్పర గౌరవంతో, ఐకమత్య భావనతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, యువకులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జనసేన పార్లమెంట్ కమిటీ సమాచార సేకరణ కమిటీ సభ్యురాలుగా తోట రమాదేవి



**బెల్లంకొండ.....( క్రైమ్ కౌంటర్ (నాయక్)** జనసేన పార్టీ అధిష్టానం తాజాగా ప్రకటించిన 'జెఎస్పీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ'లో బెల్లంకొండ మండలానికి చెందిన జనసేన మండల పార్టీ అధ్యక్షురాలు తోట రమాదేవి కి కీలక బాధ్యతలు దక్కాయి.

నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో ఏర్పాటు చేసిన "పార్లమెంట్ అబ్జర్వర్స్ టీమ్"లో సభ్యురాలుగా తోట రమాదేవి నియమితులయ్యారు. ఈ కమిటీలో ఆమెకు పెదకూరపాడు లో ప్రాతినిధ్యం వహిస్తూ పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి సమాచార సేకరణ, కార్యకర్తలతో సమన్వయం వంటి బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గతంలో చెప్పినట్టుగా పార్టీలో సామాన్య కార్యకర్తలకు, కష్టపడి పని చేసే నాయకులకు పెద్దపీట ఉంటుందని చెబుతూ వస్తున్నారు. ఆ మాటలకు అనుగుణంగానే తాజాగా ప్రకటించిన ఈ కమిటీలో సామాన్యులకు సైతం స్థానం కల్పించడం విశేషంగా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న నాయకులను గుర్తించి బాధ్యతలు అప్పగించడం ద్వారా జనసేనలో సాధారణ కార్యకర్తలకు కూడా అవకాశాలు ఉన్నాయనే సందేశం మరోసారి స్పష్టమైంది.

పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న కార్యకర్తలకు, నాయకులకు జనసేనలో తగిన గుర్తింపు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఈ కమిటీకి అబ్జర్వర్‌గా బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యవహరిస్తుండగా, పార్లమెంట్ అబ్జర్వర్స్ టీమ్‌లో పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన మరికొందరికి కూడా చోటు కల్పించారు. ముఖ్యంగా బెల్లంకొండ మండలానికి చెందిన తోట రమాదేవి ఈ అవకాశం దక్కడం పట్ల స్థానిక జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా తోట రమాదేవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యత అప్పగించిన జనసేన పార్టీ అధిష్టానానికి, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు  కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా తన వంతు బాధ్యతగా మరింత కష్టపడి పనిచేస్తానని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానని చెప్పారు.

# ముగిసిన వార్షికోత్సవ ఉత్సవాలు



**చీరాల జూన్ 25 (క్రైమ్ కౌంటర్):** చీరాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 16వ వార్షికోత్సవ ఉత్సవాలు ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్బంగా చివరి రోజు గురువారం విశేష అలంకరణలో దేవతా మూర్తులు భక్తులకు దర్శనమిచ్చారు. మల్లెపూలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన కార్యక్రమంతో పాటు మామిడి ఫలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏకంతసేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్నారు. శ్రీ వారి సేవకుల ఆధ్వర్యంలో 5 రోజులు పాటు ఉత్సవాలు జరిగాయాని ప్రతినిధులు తెలిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకస్వాములు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

# డిజిటల్ ఆరోగ్య సేవల్లో యాదాద్రి ఆదర్శంగా నిలవాలి. ప్రతి పౌరుడికి డిజిటల్ ఆరోగ్య గుర్తింపు. జిల్లా కలెక్టర్

**జూన్ 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శక వైద్య సేవలు అందించేందుకు డిజిటల్ ఆరోగ్య సేవల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పౌరుడి ఆరోగ్య వివరాలను ఒకే వేదికపై భద్రపరిచి అవసరమైన సమయంలో అందుబాటులోకి తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ఆరోగ్య కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, వైద్య కేంద్రాలు, పరీక్షా కేంద్రాలు, ఔషధ దుకాణాలు, వైద్య నిపుణులందరూ తప్పనిసరిగా నమోదులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పౌరునికి ప్రత్యేక ఆరోగ్య గుర్తింపు సంఖ్య కల్పించడం ద్వారా వైద్య చరిత్ర, పరీక్షల నివేదికలు, వైద్యుల సూచనలు తదితర వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరచవచ్చని వివరించారు. రోగి అనుమతితో దేశంలోని ఏ నమోదిత వైద్య సంస్థలోనైనా ఈ వివరాలు అందుబాటులో ఉండటం వల్ల త్వరితగతిన, నాణ్యమైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే వ్యక్తిగత ఆరోగ్య వివరాల గోప్యతకు పూర్తి భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కార్యక్రమం అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక



బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వచ్చే రెండు వారాల్లో అన్ని అర్హత కలిగిన వైద్య సంస్థలు, వైద్య నిపుణుల నమోదులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న లావణ్య





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : గురువారం క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట,అంకమ్మతల్లి అమ్మవారి దేవాలయం, పోలేరమ్మతల్లి అమ్మవారి దేవాలయంలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లావణ్య కుటుంబ సభ్యులు సీనియర్ మహిళా నేత వేగుంట రాణి తదితరులు పాల్గొన్నారు.

# తులసి జ్యోతికి గౌరవ డాక్టరేట్.




క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి,ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా పనిచేసిన శ్రీమతి డి.తులసి జ్యోతికి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రసిద్ధ యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ అమెరికా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ లభించింది.ప్రాధమిక,ఉన్నత పాఠశాల విద్య శాఖలోను,సమగ్ర శిక్ష, పిఎంశ్రీ,మోడల్ స్కూళ్లకు జిల్లా,రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి దాకా అందించిన ఆమె ఉత్తమ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఇచ్చింది.విద్యాశాఖ మరియు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్,ఆల్ ఇండియా సిఫారసు మేరకు ఈ గౌరవ డాక్టరేట్ (డి.లిట్) పురస్కారం జాతీయ స్థాయిలో ఈ ఏడాది ఈ పురస్కారం డి.తులసి జ్యోతి పొందారు.ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని తులసి జ్యోతి అందుకోవడానికి వరల్డ్ ఎడ్యుకేషన్ అసెంబ్లీ ప్రాయోజిత పరచింది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అత్యున్నత డిగ్రీ ప్రస్తుతం వెంకటగిరి ఎపి మోడల్ స్కూల్ కి బదిలీ యైన తులసి జ్యోతికి వరించటం ఉభయ తెలుగు రాష్ట్రాలలో గౌరవ ప్రతిష్ఠలు తీసుకొచ్చినట్లయింది. తులసి జ్యోతి దుర్గిలో మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ గా పని చేసి ఎన్నో అభివృద్ధి పనులు,ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చారు.తులసి జ్యోతికి గౌరవ డాక్టరేట్ రావటం పట్ల స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పలువురు అభినందించారు.

## ఇంటింటి సర్వే, మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన..సబ్ కలెక్టర్ ఉమా హారతి,మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి

జూన్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్): సిర్-2026 కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని 183వ పోలింగ్ కేంద్రం మంగళపేట ప్రాంతంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, మ్యాపింగ్ ప్రక్రియను గురువారం సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరు, కుటుంబాల వివరాల నమోదు, గృహాల గుర్తింపు, మ్యాపింగ్ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.

# హార్ట్ స్ట్రోక్ తో మరణించిన నాసరయ్య కుటుంబానికి 60 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్

క్రైం కౌంటర్ న్యూస్ కారంపూడి. పల్నాడు జిల్లా, కారంపూడి మండల కేంద్రమైన కారంపూడి కి చెందిన ఇరిగి నాసరయ్య వినకొండకు వెళ్లే దారిలో శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తూ తన భార్య ముగ్గురు పిల్లలతో సంతోషంగా జీవనం సాగించేవాడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హార్ట్ స్ట్రోక్ తో మరణించారు.దాంతో తన భార్య కన్నీరు మున్నీరయి తన ముగ్గురు పిల్లలను ఓదార్చే కుటుంబ భారంతో తన కుటుంబాన్ని కష్టంగా ముందుకు సాగిస్తుంది. వారి బంధువులు వారి పక్కనే నివసిస్తుండడంతో వారికి ధైర్యాన్ని నింపుతూ వారి బాధను పంచుకుంటూ ఆత్మ ధైర్యంతో జీవించాలని తెలియజేస్తూ ఉండేవారు ఇదంతా గమనించిన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం నాసరయ్య కుటుంబానికి సహాయపడాలని మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవికి సమాచారం అందించగా ఆయన వెంటనే స్పందించి కారంపూడి చేరుకుని తన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందంతో కలిసి వెళ్లి నాసరయ్య భార్యా పిల్లలను పరామర్శించి ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయల చొప్పున ముగ్గురు పిల్లలకు 60 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.అలాగే భవిష్యత్ కాలంలో పిల్లలు చదువుకోవడం కోసం మండవ చారిటబుల్ ట్రస్ట్ సహాయం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని



మండవ రవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధర్మవరం గ్రామం నందు రైతన్నా మీకోసం కార్యక్రమం.







క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,దుర్గి మండలం ధర్మవరం గ్రామం నందు ఈ రోజు మండల వ్యవసాయ అధికారి వై.అమీర్ రెడ్డి రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించుట జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీసి ఎన్ఎఫ్,ఏడిపిఎం ప్రేమ్‌రాజ్ హాజరయ్యారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా తమ పొలం నందు పంట నాటే ముందు పిఎండిఎస్ కిట్స్ లేద పచ్చి రొట్ట విత్తనాలు జనుమలు,జీలుగా, పిల్లిపెసార లను వాడాలని తెలియ పరిచారు.అలాగే రైతులందరూ కూడా రసాయనిక ఎరువులు మరయు పురుగు మందుల వాడకం తగ్గించి వాటికి ప్రత్యాయమ్నాయంగా సహజ పద్ధతిలో దొరికే సేంద్రియ ఎరువులను మరియు పురుగు మందులను ఉపయోగించాలని తెలియపరంచారు. వీటి ఉపయోగం వలన భూమి యట్నక్క సంరక్షణ తో పాటు సూక్ష్మ పోషకాలు దెబ్బతినవని తెలిపారు.అలాగే రైతులందరూ పంట మార్పిడితో పాటు తమ పొలంలో బహుళ మరియు అంతర పంటలు సాగు చేయాలని సూచించారు.ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం నీటి ఎద్దడిని తట్టుకోవడానికి రైతులు నేలలో పశువుల ఎరువు మరియు కంపోస్ట్‌ను వాడాలని మరియు 365 రోజులు పొలం నందు పంటతో కప్పి ఉంచాలని సూచించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ రైతులందరూ మార్కెట్ లో డిమాండ్ ఆధారిత మరియు ఎల్‌నినోను తట్టుకునే పంటలు, తక్కువ కాలంలో చేతికి వచ్చే మరియు అధిక వేడిని తట్టుకునే పంటలను ఎంచుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలు (ఆల్టర్నేట్ క్రాప్స్) నీరు తక్కువగా అవసరమయ్యే చిరుధాన్యాలు (జొన్న, సజ్జ,రాగులు), పప్పుధాన్యాలు (కంది, పెసర,మినుము), మరియు నూనెగింజల (ఆముదం,నువ్వులు) సాగుపై దృష్టి పెట్టాలని మరియు ?తలో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవడానికి బిందు సేద్యం (డ్రిప్పు) లేదా తుంపర సేద్యం (స్ప్రింక్లర్) పద్ధతులను ఉపయోగించాలని తెలియపరిచారు. అలాగే కౌలు రైతులందరూ కూడా సిసిఆర్సి కార్డు తీసుకోవాలని తెలిపారు.ప్రతి రైతు కూడా ఏపీ ఐఎంఎస్ 2.0 ఏపీపీ ఉపయోగించాలని తెలియపరిచారు.ఈ యాప్ నందు రైతు యట్నక్క పొలం వివరాలు,సాగు వివరాలు,వాతావరణ పరిస్థితులు,వివిధ పంటల యొక్క స్థితిగతులు,చీడ పీడ నివారణ చర్యలు, వివిధ పంటల మద్దతు ధర,వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ మట్నదలగు వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.ప్రతి గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్ర సిబ్బంది,ఐ సి ఆర్ పి సభ్యులందరూ కలిసి రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమం నకు ఎన్ ఎఫ్ మేరీ వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు,ఎంపీ ఈవో లు,ఎఫ్ ఎం టి లు,ఐ సి ఆర్ పి లు,టి ఐ ఎస్ ఆర్ పిలు మరియు రైతులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఓటరు నమోదు ప్రక్రియను తనిఖీ చేసిన.. ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి



జూన్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్): నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న ఓటరు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ ఉమా హారతి పరిశీలించారు. ఫారాల పంపిణీ ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్‌ఓలు మరియు సంబంధిత అధికారులకు సూచించా రు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో సహకరించి, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందేందుకు కృషి చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రెంటచింతల క్రైమ్ కౌంటర్ రెంటచింతల – గురజాల ప్రధాన రహదారిపై గురువారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఏడుగురు గాయపడ్డారు. ఘటన వివరాల్లోకి వెళితే... రెంటచింతల గ్రామానికి చెందిన పోలిశెట్టి వెంకటేశ్వర్లు (62) వైద్య పరీక్షలు, మందుల నిమిత్తం గురజాలకు ఆటోలో బయలుదేరాడు. ఆటో రెంటచింతల సమీపంలోని చిన్న కాలువ దాటి వెళ్తుండగా, గురజాల వైపు నుండి వస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక వాహనం ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. ?ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లు పరిస్థితి విషమించడంతో, మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే మార్గమధ్యలో రాజుపాలెం వద్దకు చేరుకునేసరికి ఆయన పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య ఆదిలక్ష్మి, ముగ్గురు సంతానం. ?ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక






# కందుకూరుకు త్వరలో ఎలక్ట్రికల్ బస్సులు ?

## ఏం ఎల్ఏ నాగేశ్వర రావు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,లింగసముద్రం మండలంలోని యర్రారెడ్డిపాలెం నుంచి తిమ్మారెడ్డిపాలెం మోడల్ స్కూల్ వరకు కొత్తగా నడపబోతున్న ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. పట్టణంలోని ఆర్టీసీడిపో వద్ద కొబ్బరికాయ కొట్టి, జెండాను ఊపి సర్వీసునుప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూయర్రారెడ్డిపాలెంనుంచి 4 కిలోమీటర్ల దూరంలో ఉండే తిమ్మారెడ్డిపాలెం మోడల్ స్కూల్ వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కలెక్టర్ పల్లెనిద్ర కార్యక్రమంలో, గ్రామస్తులు సమస్యను దృష్టికి తెచ్చారు. ప్రజలువిజ్ఞప్తితో బస్సు సర్వీసు ప్రారంభించారు. నియోజకవర్గంలోని 92 పంచాయతీలలో, ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. అలా ప్రతి స్కూల్ కు బస్సు నడుపుతున్నాం. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం... మహిళలకు చాలా ఉపయోగంగా ఉంది.కందుకూరు డిపోలో, 15 సంవత్సరాలు దాటిన బస్సులు 28 ఉన్నాయి. అవన్నీ పక్కనపెట్టి, వాటి స్థానంలో ఎలక్ట్రికల్ బస్సులు తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఆర్టీసీ మంత్రి గారు అందుకు హామీ ఇచ్చి ఉన్నారు. ప్రయాణం సురక్షితంగా ఉండేందుకు, ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సులలో మాత్రమే ప్రయాణించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని పేర్కొన్నారు.అనంతరం ఆర్టీసీ డిపో సమీపంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రయాణికులకు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఆర్టీసీ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, సీనియర్ నాయకులు షేక్ రఫీ, అత్తింటి శ్రీహరి నాయుడు, చుండూరి శ్రీను, పొడపాటి మాధవ, వడ్డేళ్ల వెంకట్రావు, పువ్వాడి కోటయ్య, జియావుద్దీన్, పసుపులేటి రమణయ్య, ఇంకా యర్రారెడ్డిపాలెం గ్రామస్తులు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి: పెద్దవడుగూరు ఎస్ఐ ఆంజనేయులు..!!



పెద్దవడుగూరు, జూన్ 25:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండల వ్యాప్తంగా హిందూ, ముస్లిం సోదరులు ఎంతో ఐక్యతతో జరుపుకునే మొహరం వేడుకలను అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దవడుగూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పండుగను జరుపుకోవాలని, మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని ఆయన స్పష్టం చేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పచ్చని చెట్లను నరకడం, వాటిని రోడ్లపైకి లాగడం పూర్తిగా నిషేధించడమైనదని ఎస్ఐ తెలిపారు. అగ్నిగుండాల ప్రవేశం కోసం కేవలం ఎండిపోయిన చెట్లను మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పచ్చని చెట్లను నరికినట్లు తెలిస్తే వారిపై అటవీ పరిరక్షణ చట్టం ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసు వారికి సహకరిస్తూ, పర్యావరణాన్ని కాపాడుకుంటూ మొహరం వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగించుకోవాలని ఎస్ఐ ఆంజనేయులు కోరారు.

# మున్సిపల్ కార్పొరేషన్ లో ఏసీబీ సోదాలు

ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలోఅవినీతి కలకలం రేపింది. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఒంగోలులోని టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఇళ్లపై సోదాలు గురువారం జరిగాయి

అనుమతులు, లేఔట్ ఆమోదాలు, నిర్మాణాలకు సంబంధించి అక్రమ వసూళ్ల ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

12 మంది సిబ్బంది ఇళ్లలో ఏకాలంలో సోదాలు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టౌన్ ప్లానింగ్ అధికారుల కార్యాలయాలపై ఏసిబి అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆ సోదాల్లో సేకరించిన కీలక ఆధారాలు, పత్రాల ఆధారంగా చేశారు.ఒంగోలు టౌన్ ప్లానింగ్ పరిధిలో పనిచేస్తున్న 12 మంది సిబ్బంది ఇళ్లపై ఏకాలంలో ఏసీబీ బృందాలు దాడులు చేశాయి. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలు, అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

అవినీతి ఆరోపణలు – ఏసీబీ దృష్టి ఇలా

టౌన్ ప్లానింగ్ విభాగంలో బిల్డింగ్ ప్లాన్ ఆమోదాలు, లేఔట్ల రెగ్యులరైజేషన్, నిర్మాణ అనుమతుల పేరుతో అధికారులు, సిబ్బంది అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదు లుఈ చర్యకు దిగింది.

గత తనిఖీల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన లెక్కలు, నగదు లావాదేవీల ఆధారాలు దొరికినట్లు సమాచారం. వాటిని ఆధారంగా చేసుకునే ఈ సోదాలు



జరుగుతున్నాయి.

ఏసిబిఅధికారులు ఇప్పటికీ సోదాలు కొనసాగిస్తున్నారు. ఇళ్లలో దొరికిన పత్రాలు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, ఆస్తుల వివరాలను స్వాధీనం చేసుకుంటున్నారు. సోదాలు పూర్తయిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామనిాజదీ అధికారులు తెలిపారు. అక్రమ ఆస్తులు బయటపడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతిపై సున్నా సహన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. టౌన్ ప్లానింగ్ లాంటి కీలక విభాగాల్లో పారదర్శకత తీసుకురావడానికి ాజదీ సోదాలు ఉపయోగపడతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

# నవ చేతన యాప్ ఆవిష్కరణ కార్యక్రమం



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,కంభం మండలం లోని కంభం -6 అంగన్వాడి సెంటర్ ( కోడ్ నెంబర్68) లో సిడిపిఓకుమారి అధ్యక్షతన నవచేతన అనే యాప్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో కంభం సూపర్వైజర్ సలోమి , అంగన్వాడి కార్యకర్త సీహెచ్ భారతి ,పిల్లల తల్లులు పాల్గొన్నారు. నవచేతన యాప్ లో 0-6 సం"లు వయస్సు గల పిల్లల కు ఏ స్క్రీనింగ్ చేస్తారనీ చెప్పారు పిల్లల ఆరోగ్యం మానసిక అభివృద్ధి కి సంబంధించిన 5 వివరాలు డేటా ఎంట్రీ చేసిన తర్వాత రిజల్ట్ వస్తుందనీ తెలిపారు గ్రీన్ లో ఉంటే నార్మల్‌శ్రీ అని ఎల్లో వస్తే తల్లులకు కొన్ని సూచనలను ఇస్తారనీ తెలియజేశారు. రెడ్ వస్తె ఆ పిల్లల్ని హాస్పిటల్ కి రిఫర్ చేస్తారనీ చెప్పారు ఈ విధంగా అంగన్వాడి సెంటర్ లో నమోదైన పిల్లలందరికీ నవచేతన యాప్ లో స్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## -మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల ప్రతిజ్ఞ






క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25::యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం భాగస్వాములు కావాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో గురువారం నార్కట్‌పల్లి పరిధిలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ప్రత్యేక అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ. డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం కేవలం ఒక వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలను, మొత్తం సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం వర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులంతా కలిసి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామంటూ ?నో టు డ్రగ్ - ఎస్ టూ లైఫ్ అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన సదస్సులో మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్, నార్కట్‌పల్లి సీఐ సురేష్, ఎస్సై విష్ణు మూర్తి పాటు యూనివర్సిటీ విద్యార్థులు, వర్సిటీ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# జామ్‌లో ప్రతిభ.. ఎన్ఐటీ సిల్చార్‌లో సీటు.

క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25: నాగార్జున ప్రభుత్వ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం పూర్తి చేసిన వెంపటి హిమవంత్ అస్సాంలోని ఎన్ఐటీ సిల్చార్‌లో ఎంఎస్సీ ఫిజిక్స్ కోర్సులో సీటు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. జాతీయ స్థాయి జామ్ (జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్) పరీక్షలో ప్రతిభ కనబర్చి ఈ అవకాశం పొందాడన్నారు. హిమవంత్ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్స్ డా. పరంగి రవికుమార్, ప్రొఫెసర్ అంతటి శ్రీనివాస్, భౌతికశాస్త్ర విభాగాధిపతి డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు ఎం. వెంకట్ రెడ్డి, డా. వి. వెంకటేశం తదితరులు హిమవంత్‌ను అభినందించారు



# మార్కాపురం జిల్లా మరియు పరిసర ప్రాంత మహిళలకు శుభవార్త..



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.... ప్రతి నెల జరిగే నాలుగవ శుక్రవారం ఉచిత క్యాంపులో భాగంగా ఈనెల 26 వ తేదీ అనగా శుక్రవారం శ్రావణి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు కలదు. ఈ ఉచిత క్యాంపు నందు ఉచిత ఓపి తో పాటు స్కానింగ్ ఉచితంగా చేయబడును. అదేవిధంగా ఫ్రీ క్యాంపులో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ మరియు నార్మల్ డెలివరీ కి అయ్యే ఖర్చులో 30% తగ్గించబడును. కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు..

డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ,
శ్రావణి హాస్పిటల్,
మార్కాపురం..
ఫోన్ నెంబర్..08596 222550

# ముఖ్యమంత్రి పర్యటనకు ముందస్తు భద్రతా ప్రణాళిక పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా... ఈ నెల 27వ తేదీ న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాలోని గిద్దలూరు మండలం, క్రిష్టం శెట్టిపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవిని డిజిటల్ నర్వ్ సెంటర్ ను ప్రారంభించునున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపియస్.,, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు . ఎస్ ఎస్ జి డిఎస్పి కె. శివ పోతురాజు , మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి ముందస్తు భద్రత సమన్వయం ద్వారా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.


ముఖ్యమంత్రి , హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడ జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అదేవిధంగా సీఎం కాన్వాయ్ రూట్‌ను పరిశీలించి, బందోబస్తు మరియు భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి , పర్యటన సందర్భంగా ప్రతి శాఖకు కేటాయించిన విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. హెలిప్యాడ్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టడంతో పాటు, ప్రజా వేదికకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతరుల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ , పోలీసు అధికారులకు ఆదేశించారు.

ముఖ్యమంత్రి , పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ , సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం డి.ఎస్.పి యు. నాగరాజు, కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం, ఏ ఆర్ డి ఎస్పి కె. శ్రీనివాసరావు,ఎస్బి ఇన్స్పెక్టర్ యం.శ్రీనివాసరావు, గిద్దలూరు అర్బన్ సీఐ కె. సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, చీమకుర్తి సీఐ డి ప్రసాద్, పామూరు సీఐ వినోద్ కుమార్, ఆర్ఐ రమణ రెడ్డి మరియు ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.....



# ఆగస్టు 10 నుంచి పెద్దవడుగూరులో శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాళ్ల వేడుకలు..!!



పెద్దవడుగూరు జూన్ 25 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ పెద్దవడుగూరు గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవస్థానంలో చౌడేశ్వరి జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ ఏడాది చౌడేశ్వరి తిరునాళ్లను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా జూన్ 19వ తేదీ నుంచి ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్ 19, 26 తేదీలతో పాటు, జూలై నెలలో 3, 10, 17, 24, 31 తేదీలలో మరియు ఆగస్టు 7, 11 తేదీలలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఆగస్టు 12వ తేదీన బోనాల ఉత్సవం అనంతరం కూడా కుంకుమార్చన కార్యక్రమం ఉంటుంది.ప్రధాన తిరునాళ్ల వేడుకలు ఆగస్టు 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా సాగనున్నాయి. ఆగస్టు 10వ తేదీ సోమవారం (ఆషాఢ త్రయోదశి) నాడు అమ్మవారికి విశేషమైన ఆకుపూజ అలంకారం, 11వ తేదీ మంగళవారం (ఆషాఢ చతుర్దశి) రోజున శాకాంబరీ అలంకారం శోభాయమానంగా నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో ప్రధాన రోజైన ఆగస్టు 12వ తేదీ బుధవారం (ఆషాఢ అమావాస్య – చౌడేశ్వరి జయంతి) నాడు ఉదయం భక్తులచే బోనాల ఉత్సవం, అనంతరం కుంకుమార్చనలు, తీర్థ ప్రసాద వితరణ మరియు భారీ అన్నదాన కార్యక్రమం జరగనున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమాలకు భక్తులు తమ వంతుగా ధన, వస్తు రూపేణా విరాళాలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని, విరాళాల కొరకు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు....

# చెక్కులు పంపిణీ కార్యక్రమం



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,కష్టాలలోఉన్న వారందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందనీఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని పామూరు రోడ్ లో ఉన్న టిడిపి కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నాగేశ్వరరావులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, కందుకూరు మండల అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నేతలు షేక్ రఫీ, కొత్తూరి వెంకట సుధాకర్, రాయపాటి శ్రీను, రాజారపు మాలకొండయ్య, కొండప నాయుడు, గొర్రెపాటి సాంబయ్య, గుమ్మడి బ్రహ్మయ్య, పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరము

క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,డిపో లో డా॥అగర్వాల్ కంటి హాస్పిటల్ ఒంగోలు సహకారం తో కందుకూరు డిపో ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరము గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బందికు వైద్య పరీక్షలనునిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 113 మంది ఉద్యోగులు కంటిని పరీక్షలనుచేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ఆర్టీసీ డిపో మేనేజరు రాపూరి శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ ప్రసాదు, ఎం ఎఫ్ రాజలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# తరలింపు లేక పేరుకుపోయిన చెత్త

క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25: చెత్తను లారీలు, టిప్పర్లు, టాటా ఏస్ వంటి మినీగూడ్స్ వ్యాన్‌లలో తరలిస్తుంటారు. బస్సుల్లో, ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై ఎవరూ తరలించరు. కానీ చెత్తను వాటిల్లో తరలించినట్టు కాంట్రాక్టర్ బిల్లు పెడితే...ఘనత వహించిన జీవీఎంసీ మెకానికల్ విభాగం అధికారులు గుడ్డిగా ఆమోదించేశారు. మెకానికల్ విభాగంలో అక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయనే దానికి ఈ ఉదంతమే నిదర్శనంగా ఇంజనీరింగ్ విభాగంలోని సిబ్బందే పేర్కొంటున్నారు.జీవీఎంసీ పరిధిలో చెత్త సేకరణ, తరలింపు, జోన్‌ల పరిధిలో చెత్త బదిలీ కేంద్రాల (జీటీఎస్) నిర్వహణ, అక్కడి నుంచి చెత్త కాపులుప్పాడలోని డంపింగ్ యార్డుకు తరలింపు, గెడ్డల్లో పూడికతీత, రోడ్లు శుభ్రంచేయడం, బీచ్‌లో చెత్తను ఏరివేయడం వంటి పనుల కోసం ఉపయోగించే వాహనాలు, యంత్రాల నిర్వహణ, ఇంధనం సరఫరా వంటివి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతుంటాయి. దీనికోసం మెకానికల్ విభాగానికి ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోన్‌ల వారీగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వారి కింద మరికొందరు అధికారులు, ఉద్యోగులు పనిచేస్తుంటారు. అయితే 2023 డిసెంబరులో పారిశుధ్య కార్మికులతోపాటు, క్లాప్ వాహనాల డ్రైవర్లు, సిబ్బంది నెలరోజులపాటు సమ్మెకు దిగారు. ఆ సమయంలో పారిశుధ్య నిర్వహణకు ప్రైవేటు వాహనాలను వినియోగించాలనుకున్నారు. జోన్‌కు 50 వాహనాలు (ఒక్కొక్కదానికి రూ. 1.75 లక్షలు) చొప్పున కేటాయించేందుకు అప్పటి మేయర్ గొలగాని హరివెంకటకుమారి ముందస్తు ఆమోదంతో షార్ట్ టెండర్లు పిలిచారు. ఆ సమయంలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లలో కొందరు చెత్తను తరలించేందుకు అధికారులు అడిగిన దానికంటే తక్కువ వాహనాలను వినియోగించారు. అయితే నిబంధనల ప్రకారం జోన్‌కు 50 వాహనాలను పెట్టి చెత్తను తరలించినట్టు చూపించకపోతే బిల్లు వచ్చే అవకాశం ఉండదని కాంట్రాక్టర్లు గుర్తించారు. దీంతో తాము చెత్త తరలించేందుకు ఉపయోగించిన వాహనాలవిగా పేర్కొంటూ కొన్ని నంబర్లను అధికారులకు ఇవ్వగా, వారు కనీస పరిశీలన చేయకుండా ఎంబుక్‌లో నమోదుచేశారు. అందులో బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల నంబర్లు ఉన్నాయి. ప్రైవేటు వాహనాలతో చెత్త తరలింపునకు సంబంధించిన టెండర్ల ర్యాటిఫికేషన్ కోరుతూ అప్పటి మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2024 మార్చిలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రతిపాదన పెట్టారు. అయితే ఫైల్ తయారుచేయడంలో కొన్ని లోపాలు ఉండడంతో అప్పటి స్టాండింగ్ కమిటీ సభ్యులు సవరణ చేసి తిరిగి పంపించాలంటూ తిరస్కరించారు. తర్వాత సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకు స్టాండింగ్ కమిటీ సమావేశం జరగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కొత్తగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక జరగ్గా, అంతా కూటమి సభ్యులే ఎన్నికయ్యారు. అదేసమయంలో మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు బదిలీ జరగడంతో కొత్త అధికారి వచ్చారు. గతంలో స్టాండింగ్ కమిటీ వాయిదా వేసిన అంశంలో సాంకేతికంగా పరిష్కరించలేని లోపాలు ఉన్నాయని, అది పెడితే తాను ఇబ్బంది పడాల్సి ఉంటుందని సదరు అధికారి ఆ ఫైల్‌ను పక్కనపడేశారు. అయితే మూడు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మళ్లీ పాత ఫైల్‌ను బయటకు తీశారు. కాంట్రాక్టర్లు 50 వాహనాలు పెట్టకుండానే పెట్టినట్టు చూపించారని తెలిసినప్పటికీ సదరు అధికారి ఎందుచేతనో ఆ ఫైల్‌ను మార్చి నెలలో జరిగిన చివరి స్టాండింగ్ కమిటీ సమావేశంలో పెట్టి ర్యాటిఫికేషన్ చేయించినట్టు తెలిసింది. ఆయా కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లించాలని సిఫారసు చేస్తూ ఉన్నతాధికారుల ద్వారా అకౌంట్స్ విభాగానికి రెండు నెలల కిందట పంపించారు. అయితే ఒక కాంట్రాక్టర్ తాను చెత్త తరలింపునకు వినియోగించినట్టు పేర్కొన్న వాహనాల్లో బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల నంబర్లు ఉన్నట్టు తెలిసింది. ఇటీవల ఈ విషయం బయటపడింది. దీనిపై 'ఆంధ్రజ్యోతి'కి సమాచారం అందడంతో మెకానికల్, అకౌంట్స్ విభాగాల్లో ఆరా తీయగా, సంబంధిత కాంట్రాక్టర్ ఒకరు అధికారులు, సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం బయటకు ఇస్తే తన తడాఖా చూపిస్తానని బెదిరిస్తున్నట్టు తెలిసింది. దీనిపై కమిషనర్ కేతన్‌గార్గ్ దృష్టిసారిస్తే మెకానికల్ విభాగంలో జరుగుతున్న అవినీతి బయటపడుతుందని ఇంజనీరింగ్ విభాగం అధికారులు పేర్కొంటున్నారు.



## హట్టహాసంగా మొహర్రం సంబరాలు..!!

**పామిడి, మండలం ఓబులాపురం గ్రామంలో, మండల కేంద్రమైన ఓబులాపురం,లో పీర్ల చవిడి వద్ద**



**జూన్ 25. క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** ప్రతి ఏటా జరిగే మొహరం వేడుకలను ఆనవాయితీగా వస్తోంది. పెట్టమెరమెన జలదికి తరి వెళ్లేంతవరకు వైభవంగా మొహరం ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ పీర్లకు ఎంతో మహిమ ఉందని, ఈ పీర్లను పూజిస్తే భక్తుల కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఈ ప్రాంత ప్రజలు ఎంతగానో నమ్ముతున్నారు. మొక్కుబడులు ఉన్న భక్తులు పూల భాషికాలు సమర్పించడం, మొక్కుబడులను తీర్చుకుంటూ ఉంటారని గ్రామస్తులంటున్నారు. ఈ మొహరం వేడుకలకు ప్రతి ఏటా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పీర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. స్వామివారిని అగ్నిగుండ ప్రవేశం నిర్వహిస్తారు. 9 నుంచి 10 గంటలకి పీర్లను ఊరేగిస్తారు. అనంతరం పీర్లను జల్ది కార్యక్రమానికి తీసుకెళ్తారు. జల్ది కార్యక్రమం అనంతరం పీర్ల పండుగ ముగుస్తుందని మొహరం పండుగ కమిటీ సభ్యులు తెలిపారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన ప్రజా ప్రతినిధులు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి**,పట్టణంలోని ఏ 1 కన్వెన్షన్ హాల్‌లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ మేనల్లుడు, జి జె రవీంద్రనాథ్ -- శ్రీమతి మాధవి గకుమారుని నిశ్చితార్థ వేడుకలోఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి , ప్రభుత్వ విప్, ఎం ఎల్ సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు శాసనసభ్యుల దామచర్ల జనార్దన్, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ఏపీ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య , ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సంగారెడ్డి నుంచి బలమైన సందేశం





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి ఐబీ వరకు భారీ యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సమాజంలో అవగాహన పెంచాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు ప్రజలు, యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. “డ్రగ్స్‌కు నో... జీవితానికి యెస్” అనే నినాదంతో విద్యార్థులు ప్రతిజ్ఞ చేయగా, మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు.

# సర్'ప్రతి ఒక్కరు సహకరించాలి

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** రాష్ట్రంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్-సర్) ప్రక్రియ పట్ల అవగాహన సదస్సుల నిర్వహణ, దీనికి సంబంధించి పార్టీ ఆదేశాల అమల్లో నిర్లక్ష్యంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి క్లాస్ తీసుకున్నారు. పది రోజులు సమయమిచ్చి చూస్తానని, అయినా మార్పు రాకపోతే ఆయా నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జ్‌లను నియమిస్తామన్నారు. నిర్లక్ష్యంగా ఉన్నందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కూడా ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. పని చేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని.. ఏ స్థాయిలో ఉన్నవారైనా పార్టీ ఆదేశాలను పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. గురువారం నుంచి సర్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఉదయం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సీఎం జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు సర్ ప్రక్రియ చాలా సీరియస్ అంశమని, దీని పట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే కొందరు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా సర్‌పై అవగాహన సదస్సుల నిర్వహణ విషయంలో ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌ల కంటే కూడా వెనుకబడ్డామని చెప్పారు.ఓట్లు తీసేసే బీజేపీ.. అవగాహన సదస్సుల విషయంలో ఉరుకులు పెడుతుంటే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ వెనుకపడటమేంటని పార్టీ నేతలను నిలదీశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు ఎక్కడెక్కడ అవగాహన సదస్సులు చురుకుగా నిర్వహిస్తున్నాయో.. కాంగ్రెస్ నాయకులు ఏయే నియోజకవర్గాల్లో వెనుకపడ్డారో.. చదవి వినిపించారు. పార్టీ ఉనికే లేని భద్రాచలం వంటి నియోజకవర్గంలో బీజేపీ అవగాహన సదస్సులు పెడుతుంటే.. కాంగ్రెస్ బలంగా ఉన్న సూర్యాపేట వంటి నియోజకవర్గాల్లో కూడా ఒక్క సదస్సు నిర్వహించకుంటే ఎలా అని నిలదీశారు. ఏ నియోజకవర్గంలో ఏ ఇన్‌చార్జ్ ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించారన్నది జిల్లాల వారీగా నివేదిక తన దగ్గర ఉందని చెప్పారు. కాంగ్రెస్ తరఫున మరిన్ని సదస్సులు జరగాల్సిన అవసరముందన్నారు. ఇన్‌చార్జ్ మంత్రులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని




క్షమించబోమని హెచ్చరించారు. సర్ గురించి పార్టీ సర్పంచులతో గ్రామాల్లో ప్రచారం చేయించి అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో అవగాహనా సదస్సులు సరిగా జరగట్లేదని, ఆయా జిల్లాల్లోని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు.ఓటు పోతే.. రేషన్ కార్డూ పోయే ప్రమాదం

సర్ విషయంలో సరిగా వ్యవహరిం చకుంటే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేసి.. పేదల ఓట్లు పోతే వారి ఆధార్, రేషన్ కార్డులు.. వారికి వచ్చే సంక్షేమ కార్యక్రమాలూ ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పేదలకు అన్యాయం జరగనివ్వొద్దని, ఈ ప్రక్రియ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

‘సర్’ను ఒక ఎన్నికలా తీసుకోండి: మీనాక్షి పేదలు, నిరక్షరాస్యులకు సర్ మీద అవగాహన లేకపోవచ్చని, ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో.. ఇప్పుడూ అదే అప్రమత్తతతో ఉండాలని మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నేతలు, బూత్ లెవల్ ఏజెంట్లు.. గ్రామాల్లో 2002, 2025 ఓటర్ లిస్టులను దగ్గర పెట్టుకుని మ్యాపింగ్ చేయాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటూ పోకుండా కాపాడాలన్నారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ అప్రమత్తంగా లేకపోవడం వల్లే అధికారాన్నే కోల్పోవాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ అనుకూల, లౌకికవాద ఓట్లను తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, ఈ విషయంలో ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రాష్ట్రాలు వేరైనా దేశంగా మనమంతా ఒక్కటే



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:**తుంగభద్ర డ్యాం గేట్లు ప్రారంభించడానికి ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర అని సీఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి తమిళనాడుకు ఐదు టీఎంసీలు కృష్ణా జలాలు మళ్లించడం కోసం 1983లో నాటి ప్రధానమంత్రి ఆధ్వర్యంలో అప్పటి ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, ఎంజీఆర్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల సీఎంలు నలుగురు కలసి నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఉదయం 9.30 గంటలకు జొన్నగిరి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్ణాటక రాష్ట్రం కొప్పల్ జిల్లా మునిరాబాద్ ఐఆర్‌బీలోని హెలిపాడ్‌కు చేరుకున్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు డీకే శివకుమార్, ఎ.రేవంతరెడ్డితో కలసి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.51కోట్లు ఏపీ నిధులతో నూతనంగా పునరుద్ధరించిన తుంగభద్ర గేట్లను ప్రారం భించారు. గేట్ల పునరుద్ధరణ పనుల్లో భాగంగా తొలి గేటు అమర్చి ట్రయల్ రన్ విజయ వంతంగా పూర్తి చేసిన 18వ నంబరు గేటు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత నలుగురు ముఖ్యఅతిథులు వరుసగా 16, 17, 18, 19 గేట్లను బటన్ నొక్కి ప్రారంభించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా గేట్లు పైకి లేచాయి. ఇంజనీరింగ్ అద్భుతాన్ని ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రి ఆవిష్కరించడంతో రైతులు, టీబీపీ బోర్డు ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సంతోషంతో కేరింతలు కొట్టారు. బోర్డు ఇంజనీర్లు, సిబ్బందితో పాటు ఏపీ నుంచి డిప్యుటేషన్‌పై వెళ్లి గేట్ల పునరుద్ధరణ పనుల్లో ప్రత్యేక చొరవ తీసుకున్న ఎస్ఈ నారాయణనాయక్‌కు సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మం అనంతరం మునిరాబాద్‌లోని ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ముందుగా కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కన్నడంలో, తెలంగాణ సీఎం రేవంతరెడ్డి హిందీలో, ఏపీ సీఎం చంద్రబాబు తెలుగులో ప్రసంగించారు. చంద్రబాబు ప్రసగించినంతా సేపు తెలుగువారితో పాటు కన్నడిగులు, ఇరు రాష్ట్రాల రైతుల కేరింతలలో సభా ప్రాంగణం మార్మోగింది.

తుంగభద్ర జలాలు కడలిపాలు కాకుండా రక్షించాం

2024 ఆగస్టు 10 రాత్రి తుంగభద్ర డ్యాం 19వ నంబరు గేటు కొట్టుకు పోయిందని ఇంజనీర్లు తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే వందల టీఎంసీలు వరద జలాలు కడలిపాలు అవుతాయి. గేట్ల నిపుణులు కన్నయ్యనాయుడును తుంగ?భద్ర డ్యాంకు పం పాను. అక్కడే ఉంటూ వరద ఆపాలని కోరారు. ఆనాడు కర్ణాటక జలవనరుల శాఖ మంత్రిగా ఉన్న నేటి సీఎం డీకే శివకుమార్‌తో సమన్వయం చేసుకొని స్టాప్‌లాగ్ గేట్ ఏర్పాటు చేయడంతో 80 టీఎంసీలు వరద నీరు సముద్రం పాలు కాకుండా ఆపగలి గామని సీఎం చంద్రబాబు వివరించారు. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలకు సాగునీరు, తాగునీరు ఇబ్బందులు లేకుండా కాపాడామని విరించారు. రాష్ట్రాలుగా మనమంతా వేరైనా దేశంగా మనమంతా ఒక్కటే.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఇవాళ్ల మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కలసి ఈ ప్రాంత ప్రయోజనాలపై చర్చించాం. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమావేశం జరగడం ఓ చరిత్రగా నిలుస్తుంది. మన మంతా కలిసి రైతుల ప్రయోజనాలు కాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఎం చంద్ర బాబు వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో తుంగభద్ర, ఆల్మట్టి జలాశయాలకు ఎగువ నుంచి వరద ప్రవాహం రావడం లేదు. ఈఏడాది నీటిని పొదుపుగా వాడుకోవాల్సి వస్తుం దని, నదులు అనుసంధానం చేస్తే ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు నీటి ప్రయోజనాలు కాపాడవచ్చని వివరించారు. గంగా కావేరి నదుల అనుసంధానం ఇండియాకు అన్ స్టాపబుల్ అవుతుంది. గోదావరి-కావేరి నదుల అనుసంధానం చేస్తే ఏపీ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నీటి ప్రయోజనాలు నెరవేరుతాయని చంద్రబాబు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.మంత్రాలయం మండలంలో ఏడు గ్రామాలకు టీడీపీ నేతలు వెళ్లడం లేదని తెలుస్తోంది. ఆ గ్రామాలేమైనా వారి జాగీరా..? ఏం తమాషాగా ఉందా..? గొడ్డలి పార్టీ భయపెట్టి రాజకీయాలు చేయాలనుకుంటే ఇక చెల్లదు.. ఆ రోజే వారికి ఆఖరు రోజు అవుతుంది. ముందు శాంతి యాత్ర.. కాదంటే దండయాత్ర, ఏ యాత్రకైనా సిద్ధమే..’

సీఎం నారా చంద్రబాబు నాయుడు

గుండ్రేవులపై తీపి కబురు రాయలసీమ జీవనాడి గుండ్రేవుల జలాశయం నిర్మాణంపై సీఎం చంద్రబాబు తీపి కబురు అందించారు. గుండ్రేవుల ఎలా చేపట్టాలో ఓ కమిటీ వేసి అధ్యయనం చేయిస్తామని సీఎం చంద్రబాబు చెప్పినప్పుడు రైతులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈలలు వేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

ఈ ప్రాజెక్టును ఎలా చేయాలి..? ఉన్న అడ్డంకులు ఎలా అధిగమించాలి..? వంటి అంశాలపై కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులతో మాట్లాడాను. ఒక కమిటీ వేస్తాం. ఆ ప్రాజెక్టు కూడా తీసుకొస్తాం. ఈ ప్రాంతానికి కూడా న్యాయం చేస్తాం. కర్ణాటక రాష్ట్రం హొస్పేట్ వద్ద తుంగభద్ర జలాశయం నూతన క్రస్ట్‌గేట్లను గురువారం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు డీకే శివకుమార్, ఎ.రేవంత్‌రెడ్డిలతో కలసి సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం మాధవరం వద్ద నిర్వహించిన మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ముఖ్య కార్యకర్తలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జీలతో భేటీ అయ్యారు. నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. చాలా మందికి పాస్‌లు ఇవ్వకపోవడంతో హెలిప్యాడ్ వద్ద అధినేతను చూసుకుని మురిసిపోయారు. జై చంద్రబాబు, జై లోకేశ్, జైజై తెలుగుదేశం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. విక్టరీ చూపితూ కార్యకర్తలకు అభివాదం చేసిన చంద్రబాబు వారిలో ఉత్తేజం నింపారు. అనంతరం జరిగిన కార్యకర్తల భేటీలో మాట్లాడారు. ఓ వైపు కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ.. మరో వైపు గొడ్డలి పార్టీ భయపెట్టే రాజకీయాలు చేస్తామంటే చూస్తూ ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి క్లీన్ స్వీప్ విజయం సాధించాలని దిశానిర్దేశం చేశారు.

బీవీ మోహన్‌రెడ్డి చెబితేనే టికెట్ ఇచ్చాను

మంత్రాలయం నియోజకవర్గంలో బీసీలు.. పేదలే అధికంగా ఉన్నారు. 2009లో నియోజకవర్గంగా ఏర్పడి జరిగిన ఎన్నికల్లో ఆయనకు (ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి) నేనైతే టికెట్ ఇచ్చేవాడిని కాదు. ఆ రోజు బీవీ మోహన్ రెడ్డి వచ్చి మనోడే.. మంచోడు అంటే టికెట్ ఇచ్చాను. గెలిచి మోసం చేసి వెళ్లిపోయాడు. బీవీ మోహన్‌రెడ్డి ఉన్నంత వరకు మనమే విజయం సాధించాం. 2029లో మన విజయాన్ని ఎవరూ ఆపలేరు. మంత్రాలయం మండలంలోని ఏడు గ్రామాల్లో టీడీపీ నాయకులు కూడా వెళ్లకుండా కట్టడి చేస్తారా? తమాషాగా ఉందా? గొడ్డలి పార్టీ భయపెట్టి రాజకీయాలు చేయాలనుకుంటే ఆ రోజే అఖరి రోజు అవుతుందని హెచ్చరించారు.

# సినిమా



## జగపతి బాబు షాకింగ్ కామెంట్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన లేటెస్ట్ సినిమా పెద్ది. బుచ్చి బాబు సనా తెరకెక్కించిన ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామా జూన్ 04న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. ఐదురోజుల్లోనే రూ. 300 కోట్ల క్లబ్ లో చేరిన పెద్ది సినిమా ఓవరాల్ గా ఇప్పటివరకు రూ. 315 కోట్ల మేర వసూళ్లు రాబట్టింది. కాగా రూరల్ స్పోర్ట్స్ డ్రామా గా తెరకెక్కిన పెద్ది సినిమా రామ్ చరణ్ వన్ మ్యాన్ షో అని చెప్పవచ్చు. అతని తర్వాత ఈ మూవీలో బాగా హైలెట్ అయ్యింది జగ్గూ భాయ్. అప్పల సూరి పాత్రలో ఆయన నటన ఆడియెన్స్ తో కన్నీరు పెట్టించింది. కాగా పెద్ది ప్రమోషన్లలో జగ్గూ భాయ్ కూడా పాల్గొంటున్నాడు. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. విషయమేదైనా ముక్కుసూటిగా మాట్లాడే జగపతి బాబు తాజాగా ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి.నేను సిల్వర్ స్క్రీన్‌పై నటిస్తున్నాను. బయట నటిస్తూ బతకాల్సిన అవసరం నాకు లేదు. నిజానికి 'జీవితంలో నేను అబద్ధం చెప్పలేదు' అని ఎవరైనా చెబితే.. అదే పెద్ద అబద్ధం అవుతుంది. కానీ నిజం చెప్పి కూడా బతకొచ్చు అని నాకు బాగా అర్థమైంది. అందుకే నిజాలు దాచి పెట్టడం, ప్రతి దానికి అబద్ధాలు ఆడాల్సిన అవసరమేముంది? అని నిర్ణయించుకున్నాను. అప్పటి నుంచే ఇలా ముక్కు సూటిగా, నిర్మోహమాటంగా మాట్లాడుతున్నాను'. కాగా బతికి ఉండగానే తాను చనిపోయినట్లు వార్తలు రావడంపై జగ్గూ భాయ్ స్పందిస్తూ.. 'సోషల్ మీడియాలో నేను చనిపోయానంటూ తప్పుడు వార్తలు ప్రచారమైన సందర్భాలు కూడా ఉన్నాయి. నా డెడ్ బాడీ పక్కన ఎన్టీఆర్ తో పాటు ఇతర హీరోలు ఏడుస్తున్నట్లుగా ఉన్న ఎడిట్ చేసిన దృశ్యాలను కూడా నెట్టింట వైరల్ చేశారు. కానీ అలాంటి వాటి గురించి నేను ఎప్పుడూ పట్టించుకోలేదు. కొందరు నన్ను చంపేసినా.. నేను మాత్రం నిజాయతీతో జీవిస్తున్నాను' అంటూ తనదైన స్టైల్ లో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జగ్గూభాయ్ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## ఉదయాన్నే ఓ గ్లాసు తాగితే శరీరంలో ఊహించని మార్పులు..

వామును అద్భుతమైన మసాలా దినుసుగా పేర్కొంటారు.. వాము మన భారతీయ వంటశాలల్లో సులభంగా లభించే ఒక సాధారణ పదార్థం. అయితే దీని ఆరోగ్య ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. వేల సంవత్సరాల క్రితం ఆయుర్వేద మూల గ్రంథమైన అష్టాంగ హృదయంలో మహర్షి వాగ్భటాచారి వామును వాత పిత్త నాశకారినిగా వర్ణించారు. దీని అర్థం వాము శరీరంలో వాత దోషం (గ్యాస్), పిత్త దోషం (ఎసిడిటీ) వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఈ దోషాలు శరీరంలో అసమతుల్యతకు కారణమై అనేక అనారోగ్యాలకు దారితీస్తాయి.. అలాంటి సమస్యలకు వాము నీరు అద్భుతంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.ఆయుర్వేద దృక్పథం: వాత, పిత్త దోషాల నివారణ

వాత దోషం వల్ల కడుపులో గ్యాస్, శరీర నొప్పులు, మోకాళ్ళ నొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. పిత్త దోషం ఎసిడిటీకి దారితీసి కడుపులో మంట, త్రేపులు, కడుపు నొప్పి, నులిపురుగులు, డయాబెటిస్, గుండె సమస్యలు, హై బ్లడ్ ప్రెజర్ వంటి 80 శాతం అనారోగ్యాలకు కారణమవుతుంది. వాము ఈ వాత పిత్త దోషాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది, తద్వారా అనేక రోగాల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

వాము నీటితో బరువు తగ్గడం

బరువు తగ్గాలని కోరుకునే వారికి వాము ఒక అద్భుత ఔషధం.. రాత్రి నిద్రపోయే ముందు ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా వామును నానబెట్టి, ఉదయం బ్రష్ చేయకుండానే ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగాలి. వాము గింజలను నమిలి మింగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం ద్వారా ఒక నెలలో 5 నుండి 10 కిలోల బరువు తగ్గుతారు. ఇది పొట్టలోని కొవ్వును తగ్గించి, శరీరాన్ని సన్నబరచడంలో తోడ్పడుతుంది.జీర్ణ సమస్యలకు వాము పరిష్కారం

గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం, ఎలాంటి కడుపునొప్పి సమస్యకైనా వాము అద్భుతమైన ఔషధం. రాత్రి నానబెట్టిన వాము నీళ్ళను ఉదయం కొద్దిగా వేడి చేసి, అందులో చిటికెడు బ్లాక్ సాల్ట్ కలిపి తాగడం వల్ల ఈ సమస్యలన్నీ నయమవుతాయి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది.

డయాబెటిస్ నియంత్రణలో వాము పాత్ర

ఉదయాన్నే వాము నీళ్లు తాగడం వల్ల డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. ప్యాంక్రియాస్ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రక్తంలోని షుగర్‌ను శక్తిగా మార్చుతుంది. ప్యాంక్రియాస్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గి, రక్తంలో షుగర్ స్థాయి పెరుగుతుంది. వాము నీటిని తాగడం ద్వారా ప్యాంక్రియాస్ పనితీరు మెరుగుపడి.. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా షుగర్ కంట్రోల్ అవుతుంది. డయాబెటిస్ అనేది జీవితకాలం మందులు వాడాల్సినంత పెద్ద అనారోగ్యం కాదని, ఆయుర్వేద పద్ధతులను పాటించడం ద్వారా దీనిని సులభంగా తగ్గించుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు



చెబుతున్నారు.

కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పుల నివారణ

కీళ్ల నొప్పులు,మోకాళ్ల నొప్పులు సాధారణంగా పిత్త దోషం వల్ల శరీరంలో ఎసిడిటీ పెరిగి, యూరిక్ యాసిడ్ చేరడం ద్వారా వస్తాయి. ఈ యూరిక్ యాసిడ్ పాదాలలో, అరికాళ్ళలో చేరి నొప్పులకు కారణమవుతుంది. వాము శరీరంలోని ఎసిడిటీని తగ్గించి, యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. టీ, మసాలా, కారం ఎక్కువగా ఉండే ఆహారాలను తగ్గించి, వాము నీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. తీవ్రమైన నొప్పులకు ఆయుర్వేద చికిత్స తీసుకోవడం మంచిది.

ఆహారపు అలవాట్లు -- జీవనశైలి మార్పులు

వాము ప్రయోజనాలతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం కూడా చాలా ముఖ్యం. రిఫైన్డ్ ఆయిల్స్‌ను తగ్గించి, అల్యూమినియం, నాన్-స్టిక్ పాత్రలకు బదులుగా లోహ లేదా మట్టి పాత్రలను ఉపయోగించడం మంచిది. సాత్విక ఆహారం తీసుకోవాలి. రోజువారీ ఆహారంలో 50% ఉడికించిన కూరగాయలు -- పండ్లు ఉండేలా చూసుకోవాలి. రెస్టారెంట్ ఫుడ్స్, ఫ్రై ఐటమ్స్‌ను తగ్గించి, వీలైనంత వరకు పచ్చి సలాడ్స్ తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం, 50% పచ్చి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. మంచి ఆహారం -- వాము వంటి సంప్రదాయ ఔషధాల వినియోగం మిమ్మల్ని ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుతుంది.

వామును నేరుగా తినొచ్చు.. అంతేకాకుండా రాత్రి పూట నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగొచ్చు.. ఇంకా వేడి నీటిలో మరిగించి తీసుకోవచ్చు..

## ఎండుద్రాక్ష, పాలు, కేవలం నెలరోజులు ఇలా తినండి.



ఎండుద్రాక్షను నీటిలోనే కాకుండా, రాత్రంతా పాలలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పాలు, ఎండుద్రాక్షల కలయిక వల్ల శరీరానికి కాల్షియం, ప్రోటీన్, ఐరన్, ఫైబర్ పుష్కలంగా అందుతాయి. ఇది ఎముకలను బలోపేతం చేసి మహిళల్లో బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. అలాగే, రక్తహీనత, మలబద్ధకం, అధిక రక్తపోటు వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పూర్తి ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం..ఎముకల బలానికి అమృతం:

పాలు, ఎండుద్రాక్ష రెండింటిలోనూ కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉన్నవారు లేదా కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఒక నెల పాటు పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇది మహిళల్లో వచ్చే బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని సమర్థవంతంగా నివారిస్తుంది.

రక్తహీనత, రక్తపోటుకు చెక్:

ఎండుద్రాక్షలో ఐరన్, పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. రాత్రంతా పాలలో నానబెట్టడం వల్ల ఇందులోని పోషకాలను శరీరం త్వరగా గ్రహిస్తుంది. కేవలం నెల రోజుల పాటు దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం పెరిగి రక్తహీనత తగ్గుతుంది. అలాగే, ఇందులోని పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది:

ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పాలలో నానబెట్టడం వల్ల ఇవి మరింత మృదువుగా మారి, పేగులకు అంటుకోకుండా మలబద్ధకం సమస్యను దూరం చేస్తాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల పొట్టలోని మంచి బ్యాక్టీరియా (+బ్ ధీుష్ఠ్వతీఱు) మెరుగై, జీర్ణక్రియ రేటు పెరుగుతుంది.

గుండె ఆరోగ్యం, అందమైన చర్మం:

ఎండుద్రాక్షలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే, ఇందులోని ముఖ్యమైన నూనెలు చర్మం పొడిబారడం, మొటిమలు, హైపర్ పిగ్మెంటేషన్ వంటి చర్మ సమస్యలను నయం చేసి ముఖాన్ని కాంతివంతంగా మారుస్తాయి. అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఈ మిశ్రమం ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పనిచేస్తుంది. కేవలం ఒక నెల పాటు ఈ నియమాన్ని పాటిస్తే మీ ఆరోగ్యంలో ఊహించని మార్పులను గమనించవచ్చు.

## వేప ఆకులే కాదు.. వేప పండుతోనూ బోలెడు లాభాలు!

మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే కాలానుగుణ వ్యాధులను అడ్డుకోవడానికి , శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి వేప పండు ఒక సహజసిద్ధమైన వరంలా పనిచేస్తుంది. ఆయుర్వేదంలో దీనిని సరైన మోతాదులో ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడటమే కాకుండా శరీరం పూర్తిగా శుద్ధి అవుతుంది. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండును క్రమం తప్పకుండా పరిమిత పరిమాణంలో తీసుకోవడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం.ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ -- రోగనిరోధక శక్తి పెంపు వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండులో శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ గుణాలు నిండి ఉంటాయి. ఇవి శరీరంలో చేరే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్ , ఫంగస్ ప్రభావాలను సమర్థవంతంగా అడ్డుకుంటాయి. అలాగే ఇందులోని యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇది శరీర సహజ రోగనిరోధక శక్తిని పసందుగా పెంచి, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి వేప పండు ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం తెలుస్తోంది. దీనిని నియమితంగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. ఇది సాధారణ కడుపు నొప్పులు, గ్యాస్ , కడుపులోని నులిపురుగుల సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా, ఇది కాలేయం , రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుంది. చర్మ సంరక్షణలో అత్యంత అద్భుతం ఆయుర్వేద చికిత్సలలో చర్మ వ్యాధుల నివారణకు వేప పండును , దాని గింజల నుండి తీసే నూనెను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ముఖంపై వచ్చే మొటిమలు, మచ్చలు, తామర , ఫంగల్ ఇన్ఫెక్షన్లను తగ్గించి నిర్మలమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని అందించడంలో ఇది అద్భుతంగా సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా చర్మ కణాలు త్వరగా ముడతలు పడకుండా వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది.



ముందస్తు అవగాహన , వైద్యుల సలహా తప్పనిసరి ప్రకృతి ప్రసాదించిన మొక్కలలో వేప పండు ఎంతో ఉపయోగకరమైన వరం అయినప్పటికీ, సరైన అవగాహన లేదా సమాచారం లేకుండా దీనిని నేరుగా సేవించకూడదు. ప్రతి ఒక్కరి శారీరక తత్వం, వయసు , ఆరోగ్య పరిస్థితి వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి వేప పండును లేదా దాని రసాన్ని అంతర్గతంగా ఆహార రూపంలో తీసుకునే ముందు ఎల్లప్పుడూ అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యులను సంప్రదించి, వారి సూచనల మేరకు సరైన మోతాదును మాత్రమే వాడటం అత్యంత శ్రేయస్కరం.గమనిక: ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం సాంప్రదాయ ఆయుర్వేద అధ్యయనాలు , సాధారణ ఆరోగ్య నివేదికల ఆధారంగా మీ అవగాహన కోసం మాత్రమే ఇవ్వబడింది. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలోనే దీనిని ఉపయోగించాలి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 205 క్రిష్ణా శుక్రవారం 26- 06 - 2026 పేజీలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

# చెత్త తరలింపులో మహా మాయ



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** చెత్తను లారీలు, టిప్పర్లు, టాటా ఏస్ వంటి మినీగూడ్స్ వ్యాన్‌లలో తరలిస్తుంటారు. బస్సుల్లో, ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై ఎవరూ తరలించరు. కానీ చెత్తను వాటిల్లో తరలించినట్టు కాంట్రాక్టర్ బిల్లు పెడితే...ఘనత వహించిన జీవీఎంసీ మెకానికల్ విభాగం అధికారులు గుడ్డిగా ఆమోదించేశారు. మెకానికల్ విభాగంలో అక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయనే దానికి ఈ ఉదంతమే నిదర్శనంగా ఇంజనీరింగ్ విభాగంలోని సిబ్బందే పేర్కొంటున్నారు.జీవీఎంసీ పరిధిలో చెత్త సేకరణ, తరలింపు, జోన్‌ల పరిధిలో చెత్త బదిలీ కేంద్రాల (జీటీఎస్) నిర్వహణ, అక్కడి నుంచి చెత్త కాపులుప్పాడలోని డంపింగ్ యార్డుకు తరలింపు, గెడ్డల్లో పూడికతీత, రోడ్లు శుభ్రంచేయడం, బీచ్‌లో చెత్తను ఏరివేయడం వంటి పనుల కోసం ఉపయోగించే వాహనాలు, యంత్రాల నిర్వహణ, ఇంధనం సరఫరా వంటివి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతుంటాయి. దీనికోసం మెకానికల్ విభాగానికి ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోన్‌ల వారీగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వారి కింద మరికొందరు అధికారులు, ఉద్యోగులు పనిచేస్తుంటారు. అయితే 2023 డిసెంబరులో పారిశుధ్య కార్మికులతోపాటు, క్లాప్ వాహనాల డ్రైవర్లు, సిబ్బంది నెలరోజులపాటు సమ్మెకు దిగారు. ఆ సమయంలో పారిశుధ్య నిర్వహణకు ప్రైవేటు వాహనాలను వినియోగించాలనుకున్నారు. జోన్‌కు 50 వాహనాలు (ఒక్కొక్కదానికి రూ. 1.75 లక్షలు) చొప్పున కేటాయించేందుకు అప్పటి మేయర్ గొలగాని హరివెంకటకుమారి ముందస్తు ఆమోదంతో షార్ట్ టెండర్లు పిలిచారు. ఆ సమయంలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లలో కొందరు చెత్తను తరలించేందుకు అధికారులు అడిగిన దానికంటే తక్కువ వాహనాలను వినియోగించారు. అయితే నిబంధనల ప్రకారం జోన్‌కు 50 వాహనాలను పెట్టి చెత్తను తరలించినట్టు చూపించకపోతే బిల్లు వచ్చే అవకాశం ఉండదని కాంట్రాక్టర్లు గుర్తించారు. దీంతో తాము చెత్త తరలించేందుకు ఉపయోగించిన వాహనాలవిగా పేర్కొంటూ కొన్ని నంబర్లను అధికారులకు ఇవ్వగా, వారు కనీస పరిశీలన చేయకుండా ఎంబుక్‌లో నమోదుచేశారు. అందులో బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల నంబర్లు ఉన్నాయి. ప్రైవేటు వాహనాలతో చెత్త తరలింపునకు సంబంధించిన టెండర్ల ర్యాటిఫికేషన్ కోరుతూ అప్పటి మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2024 మార్చిలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రతిపాదన పెట్టారు. అయితే ఫైల్ తయారుచేయడంలో కొన్ని లోపాలు ఉండడంతో అప్పటి స్టాండింగ్ కమిటీ సభ్యులు సవరణ చేసి తిరిగి పంపించాలంటూ తిరస్కరించారు. తర్వాత సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకు స్టాండింగ్ కమిటీ సమావేశం జరగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కొత్తగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక జరగ్గా, అంతా కూటమి సభ్యులే ఎన్నికయ్యారు. అదేసమయంలో మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు బదిలీ జరగడంతో కొత్త అధికారి వచ్చారు. గతంలో స్టాండింగ్ కమిటీ వాయిదా వేసిన అంశంలో సాంకేతికంగా పరిష్కరించలేని లోపాలు ఉన్నాయని, అది పెడితే తాను ఇబ్బంది పడాల్సి ఉంటుందని సదరు అధికారి ఆ ఫైల్‌ను పక్కనపడేశారు. అయితే మూడు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మళ్లీ పాత ఫైల్‌ను బయటకు తీశారు. కాంట్రాక్టర్లు 50 వాహనాలు పెట్టకుండానే పెట్టినట్టు చూపించారని తెలిసినప్పటికీ సదరు అధికారి ఎందుచేతనో ఆ ఫైల్‌ను మార్చి నెలలో జరిగిన చివరి స్టాండింగ్ కమిటీ సమావేశంలో పెట్టి ర్యాటిఫికేషన్ చేయించినట్టు తెలిసింది. ఆయా కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లించాలని సిఫారసు చేస్తూ ఉన్నతాధికారుల ద్వారా అకౌంట్స్ విభాగానికి రెండు నెలల కిందట పంపించారు. అయితే ఒక కాంట్రాక్టర్ తాను చెత్త తరలింపునకు వినియోగించినట్టు పేర్కొన్న వాహనాల్లో బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల నంబర్లు ఉన్నట్టు తెలిసింది. ఇటీవల ఈ విషయం బయటపడింది. దీనిపై 'ఆంధ్రజ్యోతి'కి సమాచారం అందడంతో మెకానికల్, అకౌంట్స్ విభాగాల్లో ఆరా తీయగా, సంబంధిత కాంట్రాక్టర్ ఒకరు అధికారులు, సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం బయటకు ఇస్తే తన తడాఖా చూపిస్తానని బెదిరిస్తున్నట్టు తెలిసింది. దీనిపై కమిషనర్ కేతన్‌గార్గ్ దృష్టిసారిస్తే మెకానికల్ విభాగంలో జరుగుతున్న అవినీతి బయటపడుతుందని ఇంజనీరింగ్ విభాగం అధికారులు పేర్కొంటున్నారు.

# ముగ్గురు సీఎంల కలయిక ఓ చరిత్ర



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:**తుంగభద్ర డ్యాం గేట్లు ప్రారంభించడానికి ముగ్గురు సీఎంలు కలవడం ఓ చరిత్ర అని సీఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి తమిళనాడుకు ఐదు టీఎంసీలు కృష్ణా జలాలు మళ్లించడం కోసం 1983లో నాటి ప్రధానమంత్రి ఆధ్వర్యంలో అప్పటి ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, ఎంజీఆర్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల సీఎంలు నలుగురు కలసి నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఉదయం 9.30 గంటలకు జొన్నగిరి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్ణాటక రాష్ట్రం కొప్పల్ జిల్లా మునిరాబాద్ ఐఆర్‌బీలోని హెలిపాడ్‌కు చేరుకున్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు డీకే శివకుమార్, ఎ.రేవంతరెడ్డితో కలసి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.51కోట్లు ఏపీ నిధులతో నూతనంగా పునరుద్ధరించిన తుంగభద్ర గేట్లను ప్రారం భించారు. గేట్ల పునరుద్ధరణ పనుల్లో భాగంగా తొలి గేటు అమర్చి ట్రయల్ రన్ విజయ వంతంగా పూర్తి చేసిన 18వ నంబరు గేటు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత నలుగురు ముఖ్యఅతిథులు వరుసగా 16, 17, 18, 19 గేట్లను బటన్ నొక్కి ప్రారంభించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా గేట్లు పైకి లేచాయి. ఇంజనీరింగ్ అద్భుతాన్ని ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రి ఆవిష్కరించడంతో రైతులు, టీబీపీ బోర్డు ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సంతోషంతో కేరింతలు కొట్టారు. బోర్డు ఇంజనీర్లు, సిబ్బందితో పాటు ఏపీ నుంచి డిప్యుటేషన్‌పై వెళ్లి గేట్ల పునరుద్ధరణ పనుల్లో ప్రత్యేక చొరవ తీసుకున్న ఎస్ఈ నారాయణనాయక్‌కు సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మం అనంతరం మునిరాబాద్‌లోని ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ముందుగా కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కన్నడంలో, తెలంగాణ సీఎం రేవంతరెడ్డి హిందీలో, ఏపీ సీఎం చంద్రబాబు తెలుగులో ప్రసంగించారు. చంద్రబాబు ప్రసగించినంతా సేపు తెలుగువారితో పాటు కన్నడిగులు, ఇరు రాష్ట్రాల రైతుల కేరింతలలో సభా ప్రాంగణం మార్మోగింది.

తుంగభద్ర జలాలు కడలిపాలు కాకుండా రక్షించాం

2024 ఆగస్టు 10 రాత్రి తుంగభద్ర డ్యాం 19వ నంబరు గేటు కొట్టుకు పోయిందని ఇంజనీర్లు తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే వందల టీఎంసీలు వరద జలాలు కడలిపాలు అవుతాయి. గేట్ల నిపుణులు కన్నయ్యనాయుడును తుంగ?భద్ర డ్యాంకు పం పాను. అక్కడే ఉంటూ వరద ఆపాలని కోరారు. ఆనాడు కర్ణాటక జలవనరుల శాఖ మంత్రిగా ఉన్న నేటి సీఎం డీకే శివకుమార్‌తో సమన్వయం చేసుకొని స్టాప్‌లాగ్ గేట్ ఏర్పాటు చేయడంతో 80 టీఎంసీలు వరద నీరు సముద్రం పాలు కాకుండా ఆపగలి గామని సీఎం చంద్రబాబు వివరించారు. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలకు సాగునీరు, తాగునీరు ఇబ్బందులు లేకుండా కాపాడామని విరించారు. రాష్ట్రాలుగా మనమంతా వేరైనా దేశంగా మనమంతా ఒక్కటే.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఇవాళ్ల మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కలసి ఈ ప్రాంత ప్రయోజనాలపై చర్చించాం. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమావేశం జరగడం ఓ చరిత్రగా నిలుస్తుంది. మన మంతా కలిసి రైతుల ప్రయోజనాలు కాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీఎం చంద్ర బాబు వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో తుంగభద్ర, ఆల్మట్టి జలాశయాలకు ఎగువ నుంచి వరద ప్రవాహం రావడం లేదు. ఈఏడాది నీటిని పొదుపుగా వాడుకోవాల్సి వస్తుం దని, నదులు అనుసంధానం చేస్తే ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు నీటి ప్రయోజనాలు కాపాడవచ్చని వివరించారు. గంగా కావేరి నదుల అనుసంధానం ఇండియాకు అన్ స్టాపబుల్ అవుతుంది. గోదావరి–కావేరి నదుల అనుసంధానం చేస్తే ఏపీ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నీటి ప్రయోజనాలు నెరవేరుతాయని చంద్రబాబు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.మంత్రాలయం మండలంలో ఏడు గ్రామాలకు టీడీపీ నేతలు వెళ్లడం లేదని తెలుస్తోంది. ఆ గ్రామాలేమైనా వారి జాగీరా..? ఏం తమాషాగా ఉందా..? గొడ్డలి పార్టీ భయపెట్టి రాజకీయాలు చేయాలనుకుంటే ఇక చెల్లదు.. ఆ రోజే వారికి ఆఖరు రోజు అవుతుంది. ముందు శాంతి యాత్ర.. కాదంటే దండయాత్ర, ఏ యాత్రకైనా సిద్ధమే..'

సీఎం నారా చంద్రబాబు నాయుడు

గుండ్రేవులపై తీపి కబురు రాయలసీమ జీవనాడి గుండ్రేవుల జలాశయం నిర్మాణంపై సీఎం చంద్రబాబు తీపి కబురు అందించారు. గుండ్రేవుల ఎలా చేపట్టాలో ఓ కమిటీ వేసి అధ్యయనం చేయిస్తామని సీఎం చంద్రబాబు చెప్పినప్పుడు రైతులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈలలు వేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# సర్'ను నిర్లక్ష్యం చేస్తే సీటు గల్లంతే

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** రాష్ట్రంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్–సర్) ప్రక్రియ పట్ల అవగాహన సదస్సుల నిర్వహణ, దీనికి సంబంధించి పార్టీ ఆదేశాల అమల్లో నిర్లక్ష్యంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి క్లాస్ తీసుకున్నారు. పది రోజులు సమయమిచ్చి చూస్తానని, అయినా మార్పు రాకపోతే ఆయా నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జ్‌లను నియమిస్తామన్నారు. నిర్లక్ష్యంగా ఉన్నందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కూడా ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. పని చేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని.. ఏ స్థాయిలో ఉన్నవారైనా పార్టీ ఆదేశాలను పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. గురువారం నుంచి సర్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఉదయం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సీఎం జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు సర్ ప్రక్రియ చాలా సీరియస్ అంశమని, దీని పట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే కొందరు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా సర్‌పై అవగాహన సదస్సుల నిర్వహణ విషయంలో ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌ల కంటే కూడా వెనుకబడ్డామని చెప్పారు.ఓట్లు తీసేసే బీజేపీ.. అవగాహన సదస్సుల విషయంలో ఉరుకులు పెడుతుంటే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ వెనుకపడటమేంటని పార్టీ నేతలను నిలదీశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు ఎక్కడెక్కడ అవగాహన సదస్సులు చురుకుగా నిర్వహిస్తున్నాయో.. కాంగ్రెస్ నాయకులు ఏయే నియోజకవర్గాల్లో వెనుకపడ్డారో.. చదవి వినిపించారు. పార్టీ ఉనికే లేని భద్రాచలం వంటి నియోజకవర్గంలో బీజేపీ అవగాహన సదస్సులు పెడుతుంటే.. కాంగ్రెస్ బలంగా ఉన్న సూర్యాపేట వంటి నియోజకవర్గాల్లో కూడా ఒక్క సదస్సు నిర్వహించకుంటే ఎలా అని నిలదీశారు. ఏ నియోజకవర్గంలో ఏ ఇన్‌చార్జ్ ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించారన్నది జిల్లాల వారీగా నివేదిక తన దగ్గర ఉందని చెప్పారు. కాంగ్రెస్ తరఫున మరిన్ని సదస్సులు జరగాల్సిన అవసరముందన్నారు. ఇన్‌చార్జ్ మంత్రులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించబోమని హెచ్చరించారు. సర్ గురించి పార్టీ సర్పంచులతో గ్రామాల్లో ప్రచారం చేయించి అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో అవగాహనా సదస్సులు సరిగా జరగట్లేదని, ఆయా జిల్లాల్లోని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు తమ పనితీరును మెరుగుపర్చు కోవాలన్నారు.ఓటు పోతే.. రేషన్ కార్డూ పోయే ప్రమాదం

సర్ విషయంలో సరిగా వ్యవహరిం చకుంటే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేసి.. పేదల ఓట్లు పోతే వారి ఆధార్, రేషన్ కార్డులు.. వారికి వచ్చే సంక్షేమ కార్యక్రమాలూ ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పేదలకు అన్యాయం జరగనివ్వొద్దని, ఈ ప్రక్రియ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

'సర్'ను ఒక ఎన్నికలా తీసుకోండి: మీనాక్షి పేదలు, నిరక్షరాస్యులకు సర్ మీద అవగాహన లేకపోవచ్చని, ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో.. ఇప్పుడూ అదే అప్రమత్తతతో ఉండాలని మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నేతలు, బూత్ లెవల్ ఏజెంట్లు.. గ్రామాల్లో 2002, 2025 ఓటర్ లిస్టులను దగ్గర పెట్టుకుని మ్యాపింగ్ చేయాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటూ పోకుండా కాపాడాలన్నారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ అప్రమత్తంగా లేకపోవడం వల్లే అధికారాన్నే కోల్పోవాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ అనుకూల, లౌకికవాద ఓట్లను తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, ఈ విషయంలో ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## జామ్‌లో ప్రతిభ.. ఎన్ఐటీ సిల్చార్‌లో సీటు.



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** నాగార్జున ప్రభుత్వ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం పూర్తి చేసిన వెంపటి హిమవంత్ అస్సాంలోని ఎన్ఐటీ సిల్చార్‌లో ఎంఎస్సీ ఫిజిక్స్ కోర్సులో సీటు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. జాతీయ స్థాయి జామ్ (జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్) పరీక్షలో ప్రతిభ కనబర్చి ఈ అవకాశం పొందాడన్నారు. హిమవంత్ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్స్ డా. పరంగి రవికుమార్, ప్రొఫెసర్ అంతటి శ్రీనివాస్, భౌతికశాస్త్ర విభాగాధిపతి డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు ఎం. వెంకట్ రెడ్డి, డా. వి. వెంకటేశం తదితరులు హిమవంత్‌ను అభినందించారు

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సంగారెడ్డి నుంచి బలమైన సందేశం



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి ఐబీ వరకు భారీ యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సమాజంలో అవగాహన పెంచాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు ప్రజలు, యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. “డ్రగ్స్‌కు నో... జీవితానికి యెస్” అనే నినాదంతో విద్యార్థులు ప్రతిజ్ఞ చేయగా, మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు.

## ఇంద్రపాలనగరం పాల సంఘం చైర్మన్‌గా శ్రీశైలం యాదవ్.



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** నల్లగొండ--రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఇంద్రపాలనగరం శాఖ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. సంఘం నూతన చైర్మన్‌గా కంబాలపల్లి శ్రీశైలం యాదవ్ ఎన్నికయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా సింగననబోయిన శ్రీను, రాజన్నగారి అలివేలు ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన ఓటర్లకు నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని సన్మానించిన గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమం, రైతుల అభివృద్ధికి సంఘం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఎన్నికల విజయానికి సహకరించిన డైరెక్టర్లు గర్దాస్ దామోదర్, కొలగాని పాండు, సింగనబోయిన అశోక్, పగుడాల రవిశంకర్, గొర్ల సత్యనారాయణ, గర్దాస్ వెంకటేశం, 11వ వార్డు సభ్యుడు వరికుప్పల స్వామి, మాజీ ఉపసర్పంచ్ గర్దాస్ వెంకటేష్‌తో పాటు ఎన్నికల అధికారి తవుటం బిక్షపతి, మంటి అంజయ్యలకు నూతన చైర్మన్, డైరెక్టర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### -మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల ప్రతిజ్ఞ





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం భాగస్వాములు కావాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో గురువారం నార్కట్‌పల్లి పరిధిలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ప్రత్యేక అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ. డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం కేవలం ఒక వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలను, మొత్తం సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం వర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులంతా కలిసి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామంటూ ?నో టు డ్రగ్ – ఎస్ టూ లైఫ్ అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన సదస్సులో మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్, నార్కట్‌పల్లి సీఐ సురేష్, ఎస్సై విష్ణు మూర్తి పాటు యూనివర్సిటీ విద్యార్థులు, వర్సిటీ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరుమడ్ల లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు శ్రీకారం.

### -జూన్ 25 నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రారంభం.

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** తెలంగాణ రాష్ట్రంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – సర్)ను జూన్ 25, 2026 నుంచి ప్రారంభించిందని బిఎల్ఎ 2 ల ఇంచార్జ్ పల్లపు బుద్ధుడు గురువారం తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా నమోదు చేసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సవరణలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయనున్నారని, ఓటర్లు తమ కుటుంబ సభ్యుల వివరాలను పరిశీలించి, అవసరమైన సమాచారం నమోదు చేసి ఫారాలను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఫారంలో పేరు, పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్, తల్లిదండ్రుల వివరాలు తదితర సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని, 2002 సంవత్సరం తర్వాత జన్మించిన ఓటర్లు తమ తల్లిదండ్రుల జననానికి సంబంధించిన వివరాలు కూడా అందించాల్సి ఉంటుందని దీూ2 ల ఇంచార్జ్ పల్లపు బుద్ధుడు సూచించారు. అలాగే, ఓటర్లు తమ వివరాలను ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం కల్పించారని, ఇందుకోసం జశీవతీం.వఊఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి చేసి అప్లోడ్ చేయవచ్చని తెలిపారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని ఉరుమడ్ల, చిన్నకాపర్తి, తాళ్ల వెల్లంల, వేంబావి, బోయగుబ్బ, మోర్స్ గూడెం, మొగిలి దొరి వివిధ గ్రామాల దీూ2 ఇంచార్జ్ గా పనిచేస్తున్న పల్లపు బుద్ధుడు పిలుపునిచ్చారు. సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1950ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



# తెలంగాణలో సర్ షురూ

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా.. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని తెలంగాణలో గురువారం(జూన్ 25) నుంచి ప్రారంభించనుంది. ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) గురువారం నుంచి ఇంటింటి సర్వేకు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయనున్నారు. ఈసీఐ ఇప్పటికే నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సర్ ప్రక్రియను చేపట్టేందుకు దాదాపు 90 వేల మంది ప్రత్యక్షంగా పనిచేయనున్నారు. వారిలో ఇంటింటి సర్వే చేపట్టనున్న బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) 35,985 మంది, క్షేత్రస్థాయిలో బీఎల్‌వో సూపర్ వైజర్లు 3,596 మంది కాగా.. రాజకీయ పార్టీల తరఫున ప్రతినిధులుగా ఉండే బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) 49,018 మంది. వచ్చే నెల 24వ తేదీ నాటికి ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాల నమోదును పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ కనీసం మూడుసార్లు వెళ్లి వివరాల నమోదుకు సహాయం చేసి, పూర్తిచేసిన ఫారాలను సేకరిస్తారు. ఓటర్లు ఎన్యూమరేషన్ పత్రాలను ఆన్‌లైన్ ద్వారా కూడా సమర్పించేందుకు ఈసీఐ అవకాశం కల్పించింది. ఇది ఓట్ల తొలగింపు ప్రక్రియ కాదని, ఓట్ల స్వచ్ఛతను పెంపొందించే ప్రక్షాళన అని ఎన్నికల సంఘం చెబుతోంది. ఈ మహాక్రతువు ఎలా సాగనుంది? నియోజకవర్గాలు మారిన వారి పరిస్థితి ఏంటి? ఓటర్లు ఏం చేయాలి? అంటే..గురువారంనుంచి జూలై 24 వరకూ బీఎల్ వోలు ఇంటింటి సర్వే చేపడతారు. అందులో సేకరించిన వివరాల ఆధారంగా జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధం చేస్తారు. ముసాయిదా జాబితాలో పేర్లు లేకున్నా.. తప్పులు దొర్లినా ఓటర్లు క్లెయిమ్ చేసుకోవడానికి, సవరణల కొరకు దరఖాస్తులు సమర్పించేందుకు నెల రోజుల సమయం ఇస్తారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకూ సవరణలు, అభ్యంతరాల స్వీకరణ చేపడుతూనే... విచారణలు, పరిష్కార ప్రక్రియను సెప్టెంబర్ 28 నాటికి పూర్తిచేస్తారు. అన్ని ప్రక్రియలూ పూర్తిచేసి తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించేలా ఈసీఐ మన రాష్ట్రానికి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దీని ప్రకారం... సర్ ప్రక్రియను చేపట్టేందుకు ఎన్నికల అధికారులు పటిష్ఠ ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. అదే సమయంలో జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (ఓటర్ల సంఖ్య ఆధారంగా కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేయడం) పూర్తిచేస్తారు.సర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌ఓలు) ప్రతి ఇంటికి వెళ్లి.. ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్న వారికి ముందుగా ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారు. ఓటర్లు తమ పేరు, వయసు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా వంటి సమాచారాన్ని పరిశీలించి అవసరమైతే సవరణలు సూచించవచ్చు. బీఎల్‌వోలు వెళ్లిన సమయంలో ఇంటి వద్ద ఎవరూ లేకపోతే.. మరో రెండుసార్లు ఆ ఇంటిని సందర్శించి వివరాలన్నీ సకరించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరగడానికి ప్రతి బూత్ వద్ద బూత్ స్థాయి సహాయకు(బీఎల్‌ఏ)లను నియమించుకునే హక్కు రాజకీయ పార్టీలకు ఉంది. వారు బీఎల్‌వోలతో కలిసి పనిచేస్తూ అర్హులైన ఓటర్లకు అండగా నిలుస్తారు. సవరణ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పిస్తారు. ఇంటింటి సర్వేలో సేకరించిన సమాచారం, 2002 డేటా లింకింగ్ ఆధారంగా రూపొందించిన తాత్కాలిక ఓటర్ల జాబితాను బహిరంగపరుస్తారు. బీఎల్‌వోలు వచ్చినపుడు అందుబాటులో లేకపోతే ముసాయిదా జాబితాలో సదరు ఓటరు పేరు పక్కన మార్క్ చేస్తారు. ఆ మార్క్ ఉన్నవారు.. ఆగస్టులో ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా తహసీల్దార్ ఆఫీసులో ఫామ్–8 ఇచ్చి ఓటును భద్రపరుచుకోవచ్చు.2.38 కోట్ల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి ఈసీ సిద్ధం చేసిన ఓటరు జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 3,38,26,448 మంది ఓటర్లకుగాను.. ఈనెల 20నాటికి ఆన్‌లైన్‌లో 2,38,62,322 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తిచేశారు. 99,64,126 మంది ఓటర్ల మ్యాపింగ్ పెండింగ్‌లో ఉన్నట్లు నివేదికలో ఈసీ పేర్కొంది. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లలో 89,88,175 మందికి వివిధ రకాల ధ్రువీకరణ వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లలో వీరి శాతం 37.67గా నమోదైంది. మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో మ్యాపింగ్ సమయంలో పెద్దసంఖ్యలో ఓటర్ల వివరాల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. ఆధార్ కార్డు వివరాలు సరిపోకపోవడం, పేరు, వయస్సు, లింగం వివరాల్లో వ్యత్యాసాలు, ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదై ఉండటం, చిరునామా వివరాలు సరిపోకపోవడం, కుటుంబ సభ్యుల వివరాల్లో పొంతన లేకపోవడం, మ్యాపింగ్ సమయంలో డేటా మిస్ మ్యాచ్ కావడం వంటి 11రకాల సమస్యలను గుర్తించిన అధికారులు.. అనామలీస్ కేటగిరీలో 89,88,175 మంది ఉన్నట్లు తేల్చారు. అదేవిధంగా గతంలో భర్త పేరుతో ఉండి, ప్రస్తుతం తండ్రి పేరుతో నమోదు కావడం, వ్యక్తిగతంగా తండ్రి పేరు మారిపోవడం, వయస్సులో అసాధారణ వ్యత్యాసాలు, ఎలాంటి పత్రాలూ సమర్పించకపోవడం, ఆధార్ కార్డు ఒక్కటే ఇవ్వడం ఉంటే అలాంటి ఓటర్లను అనామలిస్ జాబితాలో పెట్టారు. వీరికి నోటీసులు జారీచేసి.. తగిన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని కోరతారు. ఇందుకు తగిన గడువు ఇచ్చి..

# వరంగల్‌లో 'కౌశల్ మహోత్సవ్'.. 5 వేలకుపైగా ఉద్యోగాలు




**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** తెలంగాణ యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్‌లో 'కౌశల్ మహోత్సవ్--2026' నిర్వహించనున్నారు. కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) ప్రాంగణంలో జరగనున్న ఈ మహోత్సవంలో 5 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నాయి. ఈ విషయాన్ని గురువారం కిట్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రిత్వ శాఖ డైరెక్టర్ వి.ఎస్. అరవింద్ వెల్లడించారు. వివిధ రంగాలకు చెందిన 50కుపైగా ప్రముఖ సంస్థలు పాల్గొని యువతకు ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులను పరిశ్రమలతో నేరుగా అనుసంధానం చేయడం, అక్కడికక్కడే ఇంటర్వ్యూలు నిర్వహించడం, ఉపాధి, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసిన వారితో పాటు వివిధ నైపుణ్యాలు కలిగిన యువత ఈ మహోత్సవంలో పాల్గొనవచ్చన్నారు. తయారీ, రిటైల్, లాజిస్టిక్స్, ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఐటీ, ఆరోగ్య సేవలు, పర్యాటకం, టెలికాం, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు తదితర రంగాలకు చెందిన సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.

"ప్రతి నైపుణ్యం కలిగిన యువకుడికి అర్థవంతమైన ఉపాధి అవకాశాలు అందించాలన్నదే మా లక్ష్యం. ఉద్యోగ దాతలు, ఉద్యోగార్థులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి నైపుణ్యాభివృద్ధి నుంచి ఉపాధి వరకు బలమైన అనుసంధానం కల్పిస్తున్నాం" అని వి.ఎస్. అరవింద్ పేర్కొన్నారు.

## ఇంటింటి సర్వే, మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన..సబ్ కలెక్టర్ ఉమా హారతి,మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** సిర్–2026 కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని 183వ పోలింగ్ కేంద్రం మంగళపేట ప్రాంతంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, మ్యాపింగ్ ప్రక్రియను గురువారం సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరు, కుటుంబాల వివరాల నమోదు, గృహాల గుర్తింపు, మ్యాపింగ్ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు కావడంతో పాటు అర్హులైన వారందరి సమాచారం సక్రమంగా పొందుపరచాలని సూచించారు. సిర్–2026 కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి సహకరించి అవసరమైన వివరాలను అందించాలని కోరారు. ఈ పరిశీలనలో ఏఎల్ఎంటీ భూమయ్య, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాతబస్తీ రౌడీషీటర్లతో సుపారీ హత్యలు కోటి రూపాయల ఆస్తి కోసం ఘాతుకం.?

**ఆస్తి కోసం ఒకే కుటుంబంలో నలుగురి ఘోర హత్య.!**
**కుటుంబ కలహాలే కారణం హసీన మొదటి భర్త కూతురు, అల్లుడు పన్నిన పక్కా కుట్ర..**
**పోస్టుమార్టం నివేదికలో షాకింగ్ నిజాలు చిన్నారి అక్సర సహా నలుగురిపై కత్తులతో దాడి..**



అల్లుడు...అర్బాన్ కూతురు...బుష్ర

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** నల్లగొండ జిల్లాలో సంచలనం సృష్టించిన నలుగురు వ్యక్తుల దారుణ హత్యోదంతం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. కేవలం ఆస్తి కోసం కన్నవారే కసాయిలుగా మారిన వైనం పోలీసు దర్యాప్తులో వెలుగుచూసింది. హసీన పేరు మీద ఉన్న కోటి రూపాయల విలువైన ఆస్తులను దక్కించుకోవడమే లక్ష్యంగా, ఆమె మొదటి భర్త కుమార్తె, అల్లుడు మరియు అల్లుడి అక్క పన్నిన పక్కా ప్లాన్ ఈ ఘాతుకానికి దారితీసిందని పోలీసులు నిర్ధారించారు.

### కుట్ర ఇలా సాగింది..

హసీన (40) పేరుపై నల్లగొండలో కోటి రూపాయల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. అయితే, ఆ ఆస్తిని ఇతర వారసులకు కాకుండా, తన ప్రస్తుత భర్త సుల్తాన్ (45) పిల్లలకే ఇవ్వాలని హసీన నిర్ణయించుకుంది. ఈ విషయం తెలిసిన హసీన మొదటి భర్త కుమార్తె, అల్లుడు, మరియు అల్లుడి అక్క తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. ఆస్తి తమకు దక్కకుండా పోతుందన్న కక్షతో, హసీన కుటుంబాన్ని అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం హైదరాబాద్ పాతబస్తీకి చెందిన నలుగురు రౌడీషీటర్లకు భారీగా 'సుపారీ' ఇచ్చి ఒప్పందం కుదుర్చుకున్నట్లు విచారణలో తేలింది.

### పోస్టుమార్టం నివేదికలో భయానక నిజాలు..

నిందితులు ఎంతో క్రూరంగా ఈ హత్యలకు పాల్పడినట్లు పోస్టుమార్టం నివేదిక స్పష్టం చేస్తోంది.?సుల్తాన్ శరీరంపై 6 కత్తిపోట్లు ఉన్నట్లు గుర్తించారు. హసీనపై 7 కత్తిపోట్లు, ఆమె కుమారుడు ముజమిల్ (20)పై ఏకంగా 16 కత్తిపోట్లు ఉన్నాయి. ?అందరికంటే దారుణంగా 11 ఏళ్ల చిన్నారి అక్సరపై 9 సార్లు కత్తితో దాడి చేశారు. హంతకుల నుంచి తప్పించుకోవడానికి ఆ చిన్నారి మంచం కింద దాక్కున్నా, ఆమెను బయటకు లాగి మరీ దారుణంగా పొడిచి చంపినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

### నిందితుల అరెస్టు..

సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా మరియు క్షేత్రస్థాయి విచారణతో పోలీసులు నిందితులను గుర్తించారు. ప్రధాన సూత్రధారులతో పాటు, ఈ ఘాతుకానికి పాల్పడిన నలుగురు రౌడీషీటర్లను ఇప్పటికే అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం వారిని విచారిస్తున్నామని, ఈ కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని జిల్లా పోలీసులు పేర్కొన్నారు. ఆస్తి కోసం సొంత కుటుంబ సభ్యులే సుపారీ ఇచ్చి ఇంతటి దారుణానికి ఒడిగట్టడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది



# ప్రజల్లో చైతన్యం కోసం కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో 2కె రన్




**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** సంగారెడ్డిలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 2కె రన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని, అదే సమయంలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాల సవరణలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని, డ్రగ్స్ నిర్మూలనలో కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25:** సంగారెడ్డి జిల్లాలోని మహేశ్వర మెడికల్ కాలేజీలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్ సప్తాహ్--2026" కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ సప్తాహ్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వ్యసన సమస్యలతో బాధపడుతున్న వారికి కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 14446 డీ–అడిక్షన్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య, విద్యాశాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఓటరు నమోదు ప్రక్రియను తనిఖీ చేసిన.. ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 25: :** నారాయణఖేడ్ నియోజకవ ర్గంలోని మనూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న ఓటరు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ ఉమా హారతి పరిశీలించారు. ఫారాల పంపిణీ ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్ఓలు మరియు సంబంధిత అధికారులకు సూచించా రు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో సహకరించి, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, బీఎల్ఓ సత్యమ్మ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సినిమా



## జగపతి బాబు షాకింగ్ కామెంట్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన లేటెస్ట్ సినిమా పెద్ది. బుచ్చి బాబు సనా తెరకెక్కించిన ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామా జూన్ 04న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. ఐదురోజుల్లోనే రూ. 300 కోట్ల క్లబ్ లో చేరిన పెద్ది సినిమా ఓవరాల్ గా ఇప్పటివరకు రూ. 315 కోట్ల మేర వసూళ్లు రాబట్టింది. కాగా రూరల్ స్పోర్ట్స్ డ్రామా గా తెరకెక్కిన పెద్ది సినిమా రామ్ చరణ్ వన్ మ్యాన్ షో అని చెప్పవచ్చు. అతని తర్వాత ఈ మూవీలో బాగా హైలెట్ అయ్యింది జగ్గూ భాయ్. అప్పల సూరి పాత్రలో ఆయన నటన ఆడియెన్స్ తో కన్నీరు పెట్టించింది. కాగా పెద్ది ప్రమోషన్లలో జగ్గూ భాయ్ కూడా పాల్గొంటున్నాడు. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. విషయమేదైనా ముక్కుసూటిగా మాట్లాడే జగపతి బాబు తాజాగా ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి.నేను సిల్వర్ స్క్రీన్‌పై నటిస్తున్నాను. బయట నటిస్తూ బతకాల్సిన అవసరం నాకు లేదు. నిజానికి 'జీవితంలో నేను అబద్ధం చెప్పలేదు' అని ఎవరైనా చెబితే.. అదే పెద్ద అబద్ధం అవుతుంది. కానీ నిజం చెప్పి కూడా బతకొచ్చు అని నాకు బాగా అర్థమైంది. అందుకే నిజాలు దాచి పెట్టడం, ప్రతి దానికి అబద్ధాలు ఆడాల్సిన అవసరమేముంది? అని నిర్ణయించుకున్నాను. అప్పటి నుంచే ఇలా ముక్కు సూటిగా, నిర్మోహమాటంగా మాట్లాడుతున్నాను'. కాగా బతికి ఉండగానే తాను చనిపోయినట్లు వార్తలు రావడంపై జగ్గూ భాయ్ స్పందిస్తూ.. 'సోషల్ మీడియాలో నేను చనిపోయానంటూ తప్పుడు వార్తలు ప్రచారమైన సందర్భాలు కూడా ఉన్నాయి. నా డెడ్ బాడీ పక్కన ఎన్టీఆర్ తో పాటు ఇతర హీరోలు ఏడుస్తున్నట్లుగా ఉన్న ఎడిట్ చేసిన దృశ్యాలను కూడా నెట్టింట వైరల్ చేశారు. కానీ అలాంటి వాటి గురించి నేను ఎప్పుడూ పట్టించుకోలేదు. కొందరు నన్ను చంపేసినా.. నేను మాత్రం నిజాయతీతో జీవిస్తున్నాను' అంటూ తనదైన స్టైల్ లో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జగ్గూభాయ్ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## ఉదయాన్నే ఓ గ్లాసు తాగితే శరీరంలో ఊహించని మార్పులు..



వామును అద్భుతమైన మసాలా దినుసుగా పేర్కొంటారు.. వాము మన భారతీయ వంటశాలల్లో సులభంగా లభించే ఒక సాధారణ పదార్థం. అయితే దీని ఆరోగ్య ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. వేల సంవత్సరాల క్రితం ఆయుర్వేద మూల గ్రంథమైన అష్టాంగ హృదయంలో మహర్షి వాగ్భటాచారి వామును వాత పిత్త నాశకారినిగా వర్ణించారు. దీని అర్థం వాము శరీరంలో వాత దోషం (గ్యాస్), పిత్త దోషం (ఎసిడిటీ) వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఈ దోషాలు శరీరంలో అసమతుల్యతకు కారణమై అనేక అనారోగ్యాలకు దారితీస్తాయి.. అలాంటి సమస్యలకు వాము నీరు అద్భుతంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.ఆయుర్వేద దృక్పథం: వాత, పిత్త దోషాల నివారణ

వాత దోషం వల్ల కడుపులో గ్యాస్, శరీర నొప్పులు, మోకాళ్ళ నొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. పిత్త దోషం ఎసిడిటీకి దారితీసి కడుపులో మంట, త్రేపులు, కడుపు నొప్పి, నులిపురుగులు, డయాబెటిస్, గుండె సమస్యలు, హై బ్లడ్ ప్రెజర్ వంటి 80 శాతం అనారోగ్యాలకు కారణమవుతుంది. వాము ఈ వాత పిత్త దోషాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది, తద్వారా అనేక రోగాల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

వాము నీటితో బరువు తగ్గడం

బరువు తగ్గాలని కోరుకునే వారికి వాము ఒక అద్భుత ఔషధం.. రాత్రి నిద్రపోయే ముందు ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా వామును నానబెట్టి, ఉదయం బ్రష్ చేయకుండానే ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగాలి. వాము గింజలను నమిలి మింగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం ద్వారా ఒక నెలలో 5 నుండి 10 కిలోల బరువు తగ్గుతారు. ఇది పొట్టలోని కొవ్వును తగ్గించి, శరీరాన్ని సన్నబరచడంలో తోడ్పడుతుంది.జీర్ణ సమస్యలకు వాము పరిష్కారం

గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం, ఎలాంటి కడుపునొప్పి సమస్యకైనా వాము అద్భుతమైన ఔషధం. రాత్రి నానబెట్టిన వాము నీళ్ళను ఉదయం కొద్దిగా వేడి చేసి, అందులో చిటికెడు బ్లాక్ సాల్ట్ కలిపి తాగడం వల్ల ఈ సమస్యలన్నీ నయమవుతాయి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది.

డయాబెటిస్ నియంత్రణలో వాము పాత్ర

ఉదయాన్నే వాము నీళ్లు తాగడం వల్ల డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. ప్యాంక్రియాస్ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రక్తంలోని షుగర్‌ను శక్తిగా మార్చుతుంది. ప్యాంక్రియాస్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గి, రక్తంలో షుగర్ స్థాయి పెరుగుతుంది. వాము నీటిని తాగడం ద్వారా ప్యాంక్రియాస్ పనితీరు మెరుగుపడి.. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా షుగర్ కంట్రోల్ అవుతుంది. డయాబెటిస్ అనేది జీవితకాలం మందులు వాడాల్సినంత పెద్ద అనారోగ్యం కాదని, ఆయుర్వేద పద్ధతులను పాటించడం ద్వారా దీనిని సులభంగా తగ్గించుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పుల నివారణ

కీళ్ల నొప్పులు,మోకాళ్ల నొప్పులు సాధారణంగా పిత్త దోషం వల్ల శరీరంలో ఎసిడిటీ పెరిగి, యూరిక్ యాసిడ్ చేరడం ద్వారా వస్తాయి. ఈ యూరిక్ యాసిడ్ పాదాలలో, అరికాళ్ళలో చేరి నొప్పులకు కారణమవుతుంది. వాము శరీరంలోని ఎసిడిటీని తగ్గించి, యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. టీ, మసాలా, కారం ఎక్కువగా ఉండే ఆహారాలను తగ్గించి, వాము నీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. తీవ్రమైన నొప్పులకు ఆయుర్వేద చికిత్స తీసుకోవడం మంచిది.

ఆహారపు అలవాట్లు -- జీవనశైలి మార్పులు

వాము ప్రయోజనాలతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం కూడా చాలా ముఖ్యం. రిఫైన్డ్ ఆయిల్స్‌ను తగ్గించి, అల్యూమినియం, నాన్-స్టిక్ పాత్రలకు బదులుగా లోహ లేదా మట్టి పాత్రలను ఉపయోగించడం మంచిది. సాత్విక ఆహారం తీసుకోవాలి. రోజువారీ ఆహారంలో 50% ఉడికించిన కూరగాయలు -- పండ్లు ఉండేలా చూసుకోవాలి. రెస్టారెంట్ ఫుడ్స్, ఫ్రై ఐటమ్స్‌ను తగ్గించి, వీలైనంత వరకు పచ్చి సలాడ్స్ తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం, 50% పచ్చి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. మంచి ఆహారం -- వాము వంటి సంప్రదాయ ఔషధాల వినియోగం మిమ్మల్ని ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుతుంది.

వామును నేరుగా తినొచ్చు.. అంతేకాకుండా రాత్రి పూట నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగొచ్చు.. ఇంకా వేడి నీటిలో మరిగించి తీసుకోవచ్చు..

## ఎండుద్రాక్ష, పాలు, కేవలం నెలరోజులు ఇలా తినండి.



ఎండుద్రాక్షను నీటిలోనే కాకుండా, రాత్రంతా పాలలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పాలు, ఎండుద్రాక్షల కలయిక వల్ల శరీరానికి కాల్షియం, ప్రోటీన్, ఐరన్, ఫైబర్ పుష్కలంగా అందుతాయి. ఇది ఎముకలను బలోపేతం చేసి మహిళల్లో బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. అలాగే, రక్తహీనత, మలబద్ధకం, అధిక రక్తపోటు వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పూర్తి ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం..ఎముకల బలానికి అమృతం:

పాలు, ఎండుద్రాక్ష రెండింటిలోనూ కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉన్నవారు లేదా కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఒక నెల పాటు పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇది మహిళల్లో వచ్చే బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని సమర్థవంతంగా నివారిస్తుంది.

రక్తహీనత, రక్తపోటుకు చెక్:

ఎండుద్రాక్షలో ఐరన్, పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. రాత్రంతా పాలలో నానబెట్టడం వల్ల ఇందులోని పోషకాలను శరీరం త్వరగా గ్రహిస్తుంది. కేవలం నెల రోజుల పాటు దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం పెరిగి రక్తహీనత తగ్గుతుంది. అలాగే, ఇందులోని పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది:

ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పాలలో నానబెట్టడం వల్ల ఇవి మరింత మృదువుగా మారి, పేగులకు అంటుకోకుండా మలబద్ధకం సమస్యను దూరం చేస్తాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల పొట్టలోని మంచి బ్యాక్టీరియా (+బ్ ధ్థుష్వీవతీఖు) మెరుగై, జీర్ణక్రియ రేటు పెరుగుతుంది.

గుండె ఆరోగ్యం, అందమైన చర్మం:

ఎండుద్రాక్షలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే, ఇందులోని ముఖ్యమైన నూనెలు చర్మం పొడిబారడం, మొటిమలు, హైపర్ పిగ్మెంటేషన్ వంటి చర్మ సమస్యలను నయం చేసి ముఖాన్ని కాంతివంతంగా మారుస్తాయి. అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఈ మిశ్రమం ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పనిచేస్తుంది. కేవలం ఒక నెల పాటు ఈ నియమాన్ని పాటిస్తే మీ ఆరోగ్యంలో ఊహించని మార్పులను గమనించవచ్చు.

## వేప ఆకులే కాదు.. వేప పండుతోనూ బోలెడు లాభాలు!

మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే కాలానుగుణ వ్యాధులను అడ్డుకోవడానికి , శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి వేప పండు ఒక సహజసిద్ధమైన వరంలా పనిచేస్తుంది. ఆయుర్వేదంలో దీనిని సరైన మోతాదులో ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడటమే కాకుండా శరీరం పూర్తిగా శుద్ధి అవుతుంది. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండును క్రమం తప్పకుండా పరిమిత పరిమాణంలో తీసుకోవడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం.ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ -- రోగనిరోధక శక్తి పెంపు వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండులో శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ గుణాలు నిండి ఉంటాయి. ఇవి శరీరంలో చేరే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్ , ఫంగస్ ప్రభావాలను సమర్థవంతంగా అడ్డుకుంటాయి. అలాగే ఇందులోని యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇది శరీర సహజ రోగనిరోధక శక్తిని పసందుగా పెంచి, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి వేప పండు ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం తెలుస్తోంది. దీనిని నియమితంగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. ఇది సాధారణ కడుపు నొప్పులు, గ్యాస్ , కడుపులోని నులిపురుగుల సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా, ఇది కాలేయం , రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుంది. చర్మ సంరక్షణలో అత్యంత అద్భుతం ఆయుర్వేద చికిత్సలలో చర్మ వ్యాధుల నివారణకు వేప పండును , దాని గింజల నుండి తీసే నూనెను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ముఖంపై వచ్చే మొటిమలు, మచ్చలు, తామర , ఫంగల్ ఇన్ఫెక్షన్లను తగ్గించి నిర్మలమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని అందించడంలో ఇది అద్భుతంగా సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా చర్మ కణాలు త్వరగా ముడతలు పడకుండా వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది.



ముందస్తు అవగాహన , వైద్యుల సలహా తప్పనిసరి ప్రకృతి ప్రసాదించిన మొక్కలలో వేప పండు ఎంతో ఉపయోగకరమైన వరం అయినప్పటికీ, సరైన అవగాహన లేదా సమాచారం లేకుండా దీనిని నేరుగా సేవించకూడదు. ప్రతి ఒక్కరి శారీరక తత్వం, వయసు , ఆరోగ్య పరిస్థితి వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి వేప పండును లేదా దాని రసాన్ని అంతర్గతంగా ఆహార రూపంలో తీసుకునే ముందు ఎల్లప్పుడూ అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యులను సంప్రదించి, వారి సూచనల మేరకు సరైన మోతాదును మాత్రమే వాడటం అత్యంత శ్రేయస్కరం.గమనిక: ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం సాంప్రదాయ ఆయుర్వేద అధ్యయనాలు , సాధారణ ఆరోగ్య నివేదికల ఆధారంగా మీ అవగాహన కోసం మాత్రమే ఇవ్వబడింది. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలోనే దీనిని ఉపయోగించాలి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.